


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

శుక్రవారం 23 జనవరి 2026

పేజీలు - 08


## ఇస్తేమాకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కమలాపురం నియోజకవర్గంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఇస్తేమా జరగనున్న నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ చింతకొమ్మదిన్నె పరిధిలోని కొప్పర్తిలో వేదిక పరిసరాల్లో భద్రత, బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసా రు. ఇస్తేమా జరిగే చుట్టూ పరిసరాలలో నిరంతరం డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ..మిగతా 2పేజీలో









### ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ

## వేడుకలు నిర్వహించాలి

**అధికారులకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి**

**శకటాలు,ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆదేశం**



**మదనపల్లె, మేజర్‌న్యూస్:** ఈ నెల 26న మదనపల్లి పట్టణం,బెంగళూరు రోడ్డు నందు గల బీటీ కళాశాల మైదానంలో జరిగే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు.గురువారం మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర?స్ హాలు నందు 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై డిఆర? మధుసూదన్ రావు,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిలతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు,స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు,ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు.ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు.పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభు త్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు.మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్,వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు.భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చే బస్సులను,కార్లు, ..మిగతా 2పేజీలో

## వైభవంగా శ్రీరామ శోభాయాత్ర



**శ్రీరామ శోభాయాత్రలో భక్తుల శ్రీరామ నామ నినాదాలు నగరమంతా వ్యాప్తి**

**ఊరేగిన శ్రీరాముని దర్శించి, తరించిన భక్తజనం**

**కడప రూరల్, మేజర్‌న్యూస్:** దశరథ పుత్రుడు మా దేవుడు శ్రీరాముడు అంటూ కొలిచే జాతి మనది. అందుకే జానకి రాముడు ఆలయాలు ఊరు వాడ ఎక్కడికి వెళ్ళినా కనిపిస్తాయి. శ్రీరాముడు జన్మించిన అయోధ్యలో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద జగదభి రాముని గుడిని కొత్తగా కని, విని ఎరుగని రీతిలో నిర్మించి, రామ మందిర గర్భగుడిలో బాల రాముడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. బాల రాముని ప్రతిష్టించి రెండు ఏళ్లు పూర్తయి, మూడవ ఏడాదిలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వారం రోజుల ముందు నుండే ప్రధాన కూడళ్ళు, వీధులు కాషాయ తోరణాలు, శ్రీరాముని ముద్రింపబడ్డ కాషాయ పతాకాలతో ఆధ్యాత్మికంగా నగరం సోభిల్లింది. అయోధ్య రామ మందిర సేవా సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారామ కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో భక్తజనం తిలకించి తరించారు. శ్రీరామ మహా శోభాయాత్ర గురువారం అప్సర సర్కిల్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీని వాసరెడ్డి రథంపై విల్లంబులు ..మిగతా 2పేజీలో

## గ్రంథాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** బాల బాలికల గ్రంథాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి సంబంధించిన హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, పుస్తకాల లభ్యత, రీడింగ్ రూమ్ నిర్వహణ తదితర రికార్డులను సవివరంగా పరిశీలించారు. బాల బాలికలు, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పోటీ పరీక్షలకు సంబంధించిన గ్రంథాలను మరింతగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ క్రమంలో రోజువారీ పత్రికలు, వారపత్రికలు (వీక్లీ మ్యాగజైన్లు) తప్పనిసరిగా క్రమబద్ధంగా తెప్పించి పాఠకులకు అందుబాటులో ఉంచాలని గ్రంథాలయ అధికారి సురేష్‌కు సూచించడం జరిగింది. గ్రంథాలయ పరిసరాలలో పరిశుభ్రత, నిశ్శబ్ద వాతావరణం తప్పనిసరిగా పాటించాలని, బాల బాలికలకు అనుకూలంగా గ్రంథాలయ వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీ ద్వారా గ్రంథాలయ పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సుగాలి తండా రోడ్డుకు మురికి నీరు రాకుండా గ్రావెల్ వేశారు

- సర్పంచ్ పల్లె రామయ్య - పిడిఓ వెంకటేశ్వర్లు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నీలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సుగాలి తండా వద్దనున్న రోడ్డుపై మురికి నీరు వస్తుండ్రంతో నీలాపురం గ్రామస్తులు, తాండావాసులు సర్పంచ్ పల్లె రామయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు లకు చెప్పడంతో , గురువారం ట్రాక్టర్లతో గ్రావెల్ను తోలించి చదును చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామయ్య, పిడిఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శుగాలి తాండ వారు రోడ్డుపై భాగంలో నివాసం ఉండడంతో వారు వాడుతున్న నీరు కింది భాగానికి రావడంతో రోడ్డుపై ప్రవహించాయని, కొందరు ప్రజలు ఫిర్యాదు చేయడంతో గ్రావెల్ను తోలించామని తెలిపారు. తొందరలో సుగాలి తండవాసులకు ఇంటింటికి ఉపాధి హామీ పథకం ద్వారా ఇంటిదగ్గర ఇంకుడు గుంతలు తీపిస్తామని తెలిపారు. రోడ్డుపై మురికి నీరు ప్రవహించకుండా గ్రావెల్ వేయడంతో నీలాపురం పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీరామ శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

చేత పట్టిన, నీల మేఘశ్యాముడు శ్రీరాముని ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి, కొబ్బరికాయ కొట్టి, కర్పూర హారతులు పట్టి శోభాయాత్ర రథాన్ని భక్తజనుల జయ జయధ్వానాల మధ్య ఘనంగా శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామా జన్మభూమి అయోధ్యలో భవ్య రామ మందిరం ప్రారంభమై నేటికీ రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా కడప నగరాన్ని ఆధ్యాత్మిక శోభతో నింపడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి కల్యాణోత్సవం, శోభాయాత్రలో భక్తుల ఉత్సాహం చూస్తుంటే, కడపలో భక్తి సాగరం ఉప్పొంగినట్లుగా ఉందని, రఘు రాముని ఆశీస్సులతో మన రాష్ట్రం ప్రగతి పథంలో సాగాలని, ప్రజలందరిపై ఎల్లప్పుడూ స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని, అందరి జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకుంటున్నామని చెప్పారు. అనంతరం శ్రీరామ శోభాయాత్ర అప్సర సర్కిల్ నుండి వై జంక్షన్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్, ఎస్పీ బంగ్లా, రాజారెడ్డి వీధి మీదుగా నెహ్రూ పార్క్ నుండి అన్నమయ్య సర్కిల్ నుండి కృష్ణ సర్కిల్, మీదుగా గోకుల్ సర్కిల్ నుండి వైయస్సార్ సర్కిల్ మీదుగా పాత బస్టాండ్ నుండి సెవెన్ రోడ్స్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి కోటిరెడ్డి సర్కిల్ నుండి కాగితాల పెంట మీదుగా ఐటిఐ సర్కిల్ నుండి సంధ్యా సర్కిల్, సైనిక్ సర్కిల్, రాజు పార్క్ రోడ్డు మీదుగా సుబ్రహ్మణ్యం సర్కిల్ వరకు దిగ్విజయంగా కొనసాగింది. నగర ప్రజలు శోభాయాత్రలో స్వామివారిని దర్శించి, తరించారు. శోభాయాత్రలో వేలాదిమంది భక్తులు, మహిళలు, అయోధ్య రామ మందిర సేవా సమితి ప్రతినిధులు, పలువురు ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో భక్తజనులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)



.ఆటోలు తదితర వాహనాలను దారి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.అత్యవసర చికిత్స,అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకొనే విధంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి డిఎస్పి ఎస్.మహేంద్ర,ఏడి సర్వే భరత్ కుమార్,డ్వామా పిడి వెంకటరత్నం,డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు,డి ఎంహెచ్ఓ లక్ష్మీ నరసయ్య, ఐసిడిఎస్ పిడి హైమావతి, వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, హార్టికల్చర్ ఆఫీసర్ సుభాషిని, హౌసింగ్ పిడి రమేష్ రెడ్డి,బిసి వెల్ఫేర్ అధికారి నాగేంద్ర రాజు,ఏపీ ఎస్పీడీసీఎల్,జిల్లా అగ్నిమాపక,ఆర్డబ్ల్యూఎస్,విద్యాశాఖ,జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్,సాంఘిక సంక్షేమ శాఖ,పశుసంవర్ధక శాఖ,ఏపీఎస్ఆర్టీసీ,జీఎస్టీ అధికారులు,ఇరిగేషన్ అధికారి,మదనపల్లి తాసిల్దార్,మదనపల్లి మున్సిపల్ అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తేమాకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)



ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ ప్రాంతాల నుంచి ముస్లింలు భారీగా తరలి రానున్న నేపథ్యంలో ముందుగానే పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి ఆయా రూట్ల వెంట వచ్చే వాహనాలను ఎక్కడికక్కడే పార్కింగ్ చేసుకునే విధంగా సూచిక బోర్డులు, లైటింగ్, బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవటం, కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగు తుందన్నారు. ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ సూచించారు.సమావేశంలో జిల్లా అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు , ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య , ప్రొద్దుటూరు ఎ.ఎస్.పివి కృష్ణ , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు , జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వరరావు, మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ , జిల్లాలోని, ఇతర జిల్లాల నుండి బందోబస్తు విధులకు విచ్చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేసిన జిల్లా పశు వర్ధక శాఖ అధికారి డా. ఎన్.ఏ. శ్రీనివాసులు.




**కడప సిటీ, మేజర్‌న్యూస్:** కడప బహుళార్థ పశువైద్యశాల నందు రాష్ట్ర సంఘం ఆదేశం మేరకు జిల్లా చైర్మన్ నంద్యాల రాజశేఖర్ గారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అసిస్టెంట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మరియు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వైఎస్ఆర్ కడప జిల్లా సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యవర్గ సమావేశం నందు జిల్లాలోని మన కేడర్లకున్నటువంటి సమస్యలు చర్చించడం జరిగింది వాటిని మన వైఎస?ర్ కడప జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించడం అయినది. తదనంతరం మన సంఘం యొక్క డైరీ మరియు క్యాలెండర్ 2026 ఆవిష్కరణ మన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గౌ.డా. శ్రీనివాసులు గారితో ఆవిష్కరణ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా జిల్లా పశుసం వర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ మీ ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉన్నా నేను వెంటనే సమస్యను పరిష్కరిస్తానని తెలియ జేయడం జరిగింది . ఈ కార్యక్రమంలోస్టేట్ జె విఓ అండ్ వీఎల్ఓ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చాంద్ భాషా, స్టేట్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య, స్టేట్ వి ఏ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గంగయ్య, జేవిఓ అండ్ విఎల్ ఓఅసోసియేషన్ సెక్రటరీ సి. సదాశివయ్య, ట్రెజరర్ ఎం విద్యాసాగర్, వైస్ ప్రెసిడెంట్ బాబు నాయక్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ జో ఇమ్రాన్ భాష వైస్ ప్రెసిడెంట్ డి కిరణ్ కుమార్ రెడ్డి ఆర్ లక్ష్మీ లావణ్య జాయింట్ సెక్రటరీ,ఎస్ శివ లక్ష్మమ్మ ఈసీ మెంబర్, గంగులయ్య జెవిఓ, వరదయ్య జేవివో, వి వెంకటసుబ్బయ్య గూూ సర్వీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కె ఖాదర్ బాబు సెక్రటరీ, పి మహదేవ అసోసియేట్ ప్రెసిడెంట్ ,బి సాల్మన్ రాజు ట్రెజరర్, బి సునీల్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ,బి మనీ వైస్ ప్రెసిప్రెసిడెంట్ ,ఎం మోహన్ సాయి వైస్ ప్రెసిడెంట్ ,కే రమేష్ జాయింట్ సెక్రెటరీ, ఎం సాహిదా బేగం జాయింట్ సెక్రెటరీ, వి పెంచలయ్య ఈసీ మెంబర్ వి ఏ అసోసియేషన్ సెక్రటరీ ,సి గణేష్, పి సుజాత వైస్ ప్రెసిడెంట్, ఏ హెచ్ ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి అరిఫ్ వైస్ ప్రెసిడెంట్, పి.ఉమామహేశ్వరరావు జాయింట్ సెక్రటరీ హిమజ జాయింట్ సెక్రటరీ ఎం శివయ్య జాయింట్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరంలో పాల్గొన్న మండల వైసీపీ నాయకులు




**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రావులపల్లె గ్రామంలో ప్రోస్తోడాంటిస్ట్ డే సందర్భంగా గురువారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామానికి చెందిన పలువురు ప్రజలు హాజరై దంత పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో డా.సుధా మాధురి, డా.శేషారెడ్డి,డా.శశీదీప్తి రెడ్డి, డా.అంజినేయులు, డా.శ్రుతి, డా.అబ్బాస్, డా.సబా, డా.మదన్, డా.అపర్ణ, డా.అజిత్, డా.సరళ, డా.అమిత్, డా. విష్ణు పాల్గొని ప్రజలకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు, చికిత్సలు అందించారు. సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల దంత సమస్యలు ఎక్కువవుతున్నాయని తెలిపారు. ప్రారంభ దశలోనే దంత పరీక్షలు చేయించుకుంటే శాశ్వత చికిత్స సాధ్యమవుతుందని చెప్పారు. దంతాల సంరక్షణపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఖర్చుతో కూడిన చికిత్సలను తప్పించుకోవచ్చని, ఆరోగ్యకరమైన చిరునవ్వు కోసం క్రమం తప్పకుండా దంత వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా జనరల్ సెక్రటరీ పీవీ రాఘవ రెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు మురళీమోహన్ రెడ్డి, వైఎస్ఆర్‌సిపి ఐటీ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ రెడ్డి, వైసీపీ నాయకులు శెట్టిపల్లి శిద్దారెడ్డి, రావులపల్లె పోలు

## లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న డాక్టర్ బృందం



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. శరత్ కమల్ మరియు సి.హెచ్. ఓ. వెంకట నారాయణలు నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లోని అరవపల్లె , గాంధీ నగర్ , గురజాడ నగర్ ప్రాంతాలను సందర్శించి అక్కడ నిలువ వున్న నీటిని పరిశీలించారు. ఆ ప్రాంతాము చెరువు నీటితో నిండివున్నదని గమనించి, ఆ నీటిలో క్రిమిసంహారక మందులు చల్లుటకు సాధ్యపడదు అని భావించిన డాక్టర్ శరత్ కమల్ వారి సిబ్బందిని ఇంటింటి సర్వే చేసి జ్వరము కేసులను గుర్తించమని సూచించారు. మరియు లార్వ, దోమల నిర్మూలన కార్యక్రమం చేపట్టమని తెలిపారు. ప్రజలకు దోమల వలన వచ్చే వ్యాధులు, దోమల నిర్మూలన చర్యలపై అవగాహన కల్పించమని సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మధుసూధన్ రెడ్డి, ఎం ల్ హెచ్ పి. సులోచన మరియు ఆశా కార్యర్తలు వరలక్ష్మి, తులసి పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ,శరీర దృఢత్వానికి దోహదపడతాయి



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని టంగుటూరు గ్రామం నందు శ్రీ వినాయక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథులుగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, సింగిల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్ , మండల కో క్లస్టర్ ఇంచార్జ్ చుక్కా యానాది, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్ లు పాల్గొన్నారు ఫైనల్ మ్యాచ్ లో టంగుటూరు, సాతపల్లి జట్ల జరిగిన పోరులో టంగుటూరు జట్టు విజయం సాధించగా సాతపల్లి జట్టు రన్నర్స్ గా నిలిచింది. ఈ సందర్భంగా మొదటి బహుమతి రూపాయలు 20000/- టీఎన?స?ఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అందజేశారు. రెండో బహుమతి రూపాయలు15000/- చుక్కా యానాది టిడిపి మండల కో క్లస్టర్ ఇంచార్జ్ అందజేశారు . అనంతరం విజేతలకు ట్రోఫీ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు వైపు వెళ్లకుండా క్రీడలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కమిటి నిర్వాహకులను అభినందించారు . క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని శరీరం దృఢంగా ఏర్పడుతుందని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలన్నారు . ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని రాష్ట్రంలో క్రీడలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సహిస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు క్రీడాకారులు, క్రీడా అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## గండికోట సాంస్కృతిక మహొత్సవానికి కోడూరు సుమనశ్రీకి ఆహ్వానం




**నందలూరు మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో ఈనెల 24 25 తేదీలలో కడప నగర లోని సిపి బ్రౌన్ శాస్త్రి సమావేశం మందిరం నందు నిర్వహించే గండికోట సాంస్కృతిక మహోత్సవ కార్యక్రమమునకు తెలుగు కళా వేదిక అధ్యక్షులు , నాట్యాచార్య , సాహితీవేత్త డాక్టర్ . కోడూరు సుమన శ్రీ కి ప్రత్యేక ఆహ్వానం అందించినట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా 24 వ తేదీ సంగీతం, శాస్త్రీయం, జానపద నృత్యాలు, స్థానిక కవి సమ్మేళనం ఉంటాయని, మరియు 25 వ తేదీన శతాధిక కవి సమ్మేళనం, గౌరవ సత్కారం, పురస్కారాలు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న కవులు , కళాకారులు విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రజల సమస్య పరిష్కారం దిశగా ప్రజా దర్బార్ కార్యక్రమం ముక్కా రూపానంద రెడ్డి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా స్థానిక మండలంలో రాఘవరాజుపురం టీడీపీ పార్టీ ఆఫీస్ నందు ప్రజాదర్బార్ కు అందిన వినతులు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం దిశగా రాఘవ రాజుపురంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ప్రజా దర్బార్కు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను నేరుగా ముక్కా రూపానంద రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విన్న ఆయన, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. అవసరమైన చోట సమస్య పరిష్కారం కోసం తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలన అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి,ఆకేపాటి సుకుమార్ రెడ్డి, మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం తో పాటు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గండబోయినపల్లిలో 16 అడుగుల శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే నల్లారి



**వాల్మీకిపురం మేజర్న్యూస్ :** వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శ్రీ సత్యమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గండబోయినపల్లిలోని శ్రీ సత్యమ్మ తల్లి కోట ఆవరణలో 16 అడుగుల ఎత్తైన శాంతి స్వరూపంలో, భక్తులకు అభయహస్తం ప్రసాదిస్తున్న శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి, వరదా తొలగించి శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహాన్ని భక్తుల మధ్య ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆలయాలు గ్రామ ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. భక్తుల కోరికలు నెరవేరాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ సత్తెమ్మ తల్లిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల సాంస్కృతిక వైభవాన్ని మరింత పెంచుతాయని అన్నారు. శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం, దాతల ఉదారతతో ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని తెలిపారు. శ్రీ సత్తెమ్మ తల్లి కటాక్షంతో గ్రామానికి శుభకార్యాలు, మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు. విగ్రహావిష్కరణకు ముందుగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్యాండ్ మేళాలు, టపాసాల మోతలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యేకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, ఆలయ కమిటీ కార్యదర్శి సద్దల చక్రపాణి, సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ రెడ్డి, సర్పంచ్ గుర్రప్ప, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కంభం దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, టీడీపీ నాయకులు విఠలం శ్రీధర్ రెడ్డి, కోసూరి రమేష్, చింతపర్తి శేషాద్రి రెడ్డి, ఉపాధ్యాయిని కళ్యాణి, శంకర, కృపాల్, విగ్రహ దాతలు సద్దల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ వితరణ



**కేవి పల్లి మేజర్న్యూస్ :** 2025 - 26 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థినిలకు 3000 రూపాయలు విలువ కలిగిన యుటిఎఫ్ సంఘం చే రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్స్ ను కె.వి.పల్లి మండలం జి.కొత్తపల్లి ఉన్నత పాఠశాల నందు గురువారం విద్యార్థులకు యుటిఎఫ్ నాయకులు అందించారు .ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఎస?స్సి మోడల్ టెస్ట్ పేపర్స్ ను యుటిఎఫ్ నాయకత్వం రచించిందని గత ఎస?స్సి పరీక్షలలో కూడా 60 నుండి 70% శాతం పైన ప్రశ్నలు యుటిఎఫ్ మోడల్ పేపర్స్ నుంచి వచ్చాయని అన్నారు విద్యార్థులు ఎస?స్సి పరీక్షలలో ఉత్తీర్ణులు కావడానికి ఉపయుక్తంగా ఉంటాయన్నారు. విద్యార్థులు ఈ పేపర్స్ ను ప్రాక్టీస్ చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యపై దృష్టి పెట్టి దాని అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.మండల విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగకరమైన మెటీరియల్ అని వాటిని సద్వినియోగం చేసుకోని మంచి మార్కులతో పాసై ఇటు పాఠశాల కు ఉపాధ్యాయులకు అటు మండలానికి మంచి పేరు తేవాలని అలాగే జీవితం లో ఉన్నత స్థితి కి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ డి.వెంకటరమణా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**గాలివీడు,మేజర్ న్యూస్;** ప్రజా సంక్షేమమే వారి అభివృద్ధి కూడిన ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం గాలివీడు మండల కేంద్రంలో పర్యటించారు ఈ సందర్భంగా ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల దగ్గర నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకటన్నర సంవత్సర కాలంలోని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎక్కువగా నెరవేర్చడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వాటిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దేవుని అధికారులకు సూచించారు. కుటుంబ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టిడిపి నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పురం హేమ్ కుమార్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ మహమ్మద్ రియాజ్, టిడిపి నాయకులు నర్సారెడ్డి, నాగేశ్వరావు, లోకేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## రెడ్డీలకు పథకాలు కట్ చేస్తా అనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ




**పులివెందుల, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా మలివపాడు మండలం పొంగారులో జరిగిన బహిరంగ సభలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి "రెడ్డీలకు పథకాలు అందకుండా కట్ చేస్తా" అని చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవి, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనవి మరియు ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని బెదిరించే ధోరణిగా ఉన్నాయని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వ్యక్తి దయతో ఇచ్చేవి కావని, అవి ప్రజల హక్కులు అని స్పష్టం చేశారు. ఓటు ఎవరికీ వేయాలన్నది ప్రతి పౌరుడికి రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, ఓట్లు వేయలేదని చెప్పి "పథకాలు కట్ చేస్తా" అని బహిరంగంగా బెదిరించడం ప్రజలపై అధికార దుర్వినియోగం చేయడమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రత్యక్ష దాడి చేసినట్లని తీవ్రంగా మండిపడ్డారు. మంత్రి వ్యాఖ్యలు రాష్ట్రంలో వర్గాల మధ్య అనవసర ఉద్రిక్తతలు పెంచే ప్రమాదం ఉందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. సంక్షేమ పథకాలు ఏ వర్గానికైనా శిక్షలా నిలిపివేయడం అనేది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఇటువంటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని మంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ డిమాండ్ చేస్తోంది. ప్రజల మధ్య చిచ్చు పెట్టే ఈ తరహా వ్యాఖ్యలను ప్రభుత్వం కూడా ఖండించాలని, ఏ వర్గానికైనా పథకాలు నిలిపివేసే ప్రయత్నం జరిగితే రెడ్డి సంఘాలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికంఠ రెడ్డి పాల్గొని, మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు సంఘం తరఫున తగిన కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల గౌరవం, సమానత్వం, రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు రెడ్డి సంఘం ఎప్పుడూ ముందుంటుందని, ప్రజలను బెదిరించే రాజకీయ ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సంఘం స్పష్టం చేసింది.

## ఎల్‌అండ్‌టి ప్రాంగణ నియామకాలలో జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఎంపిక

**పులివెందుల, మేజర్‌న్యూస్:** జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో డిసెంబర్ నెలలో నిర్వహించిన ఎల్ అండ్ టి సంస్థలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో 7 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో మెకానికల్ విభాగం నుండి 5 మంది, ఈఈఈ విభాగం నుండి ఒకరు, సివిల్ విభాగం నుండి ఒకరు ఎంపికయ్యారు. వీరికి వార్షిక వేతనం 6.7 లక్షలు గా ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. శేష మహేశ్వరమ్మ, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణ అభినందించారు.

## రాములోరికి ప్రత్యేక పూజలు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణ పల్లె రోడ్డు నాగుల కట్ట వద్ద ఉన్న శ్రావణ సూపర్ మార్కెట్ వద్ద.పది అడుగుల సీతారాముల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి రేఖ వారు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని విగ్రహం ప్రతిష్టించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పానకం పెసర బేడలు ఏర్పాటు చేసి భక్తులకు పంచిపెట్టడం జరిగిందన్నారు. ముందుగా మహిళల ఆధ్వర్యంలో సీతారాముల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ జైశ్రీ రామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం బ్యాటరీ ప్రసాద్ సువర్ణ అనూష పద్మావతి శ్రీను కృష్ణవేణి కోలాటం బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల చివరి వరకు పశువైద్య శిబిరాలు

### ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం పెద్ద జొన్నవరం గ్రామపంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాన్ని కానగూడూరు పశు వైద్యాధికారి రవీంద్రరెడ్డి అద్వర్యంలో గురువారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరంలో ముఖ్య అతిధులుగా దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రరెడ్డి, నల్లదిమ్మ వెంకటేశ్వర రెడ్డి,ముక్కర నరసింహ రెడ్డి, గ్రామ పెద్దలు హాజర య్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరం లో 07 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 256దూడలకు నట్టల నివారణమందులు, 86సాదారణ చికిత్స, 428గొర్రెలుడమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే పశు భీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఎల్ వో భగీరది , విఏ లక్ష్మి కాంత్, విహెచ్ ఏ లు అరిఫ్, మహిత , సుప్రజ , హరి జీవ మిత్ర మరియు ,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు.


## బిజెపి కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా పల్లంశెట్టి పండరి

### ప్రతి సమస్యను పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తా



**పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ మహబూబ్ నగర్ కాలనీకి చెందిన పల్లంశెట్టి పండరి నీ బిజెపి జిల్లా కార్యదర్శిగా అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పార్టీలో మండల స్థాయి, జిల్లా స్థాయి బాధ్యతలు నిర్వర్తించిన నాకు నా సేవలను గుర్తించి కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించినటువంటి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి. జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి. మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి. పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు నారిసెట్టి నాగేంద్ర మరియు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ బాధ్యతను జిల్లా లోని రైతాంగానికి, రైతుల సమస్యల పరిష్కారానికై నా వంతుగా కృషి చేస్తానని, రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రతి ఒక్క సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే విధంగా నిరంతరం కృషి చేస్తానని పండరి తెలియజేశారు.


## పోరుమామిళ్లలో రామాయణం పోటీ పరీక్షలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి రామాయణం పోటీ పరీక్షలను పోరుమామిళ్లలోని శ్రీ వెంకటేశ్వర, శ్రీ వెంగమాంబ, శ్రీ మహర్షి, శ్రీ వైష్ణవి, శ్రీ సాయిరాం హై స్కూల్‌ల నుంచి విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనడం జరిగింది. అత్యధిక మార్పులు వచ్చినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు ఇవ్వడం జరిగింది. ఈ రామాయణం పోటీ పరీక్షలకు సహకరించినటు వంటి స్కూలు యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం భారతదేశ వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు ఫణిరావు, గంగన్న, చాటకొండు నాగేంద్రబాబు, శ్రీనివాసరెడ్డి, కొండా సుమంత్ రెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, నూకల రామకృష్ణ, సుబ్బోజి, శివాజీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రితో తులసిరెడ్డి కలయిక

### పాత జ్ఞాపకాలను నెమరు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావుని మాజీ ఎంపీ, ప్రస్తుత ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి కలిశారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోని ఐతరం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నెమరువేసుకున్నారు. తులసిరెడ్డికీ నాగేశ్వరరావుకు గత 40 ఏళ్ల మంచి పరిచయం ఉంది. నాగేశ్వరరావు కుమారుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ టిడిపి శాసన సభ్యులు. నాగేశ్వంరావుకు 80 ఏళ్లు ఉన్నప్పటికి చాలా చురుగ్గా ఉన్నారని తులసిరెడ్డి అన్నారు. హోంమంత్రి అంటే ఇప్పటికీ వసంత నాగేశ్వరరావు జ్ఞాపకం వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గురునాథం, శివాజీ, సీనియర్ నాయకులు కొమ్మినేని సురేష్, నామా వినయ్, గొంది సురేష్, మాజీ ఎమ్మెల్యే రామారావు, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రతినిధుల ఎన్నికల ప్రచారం



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరులో బార్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చేసిన ఉప్పలపాటి శ్రీనివాసరాజు. ఈ ప్రచారంలో కేంద్రం ప్రభుత్వ న్యాయవాది కోటయ్యగారి మల్లికార్జున మూర్తి, మైదుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివ ప్రసాద్ మరియు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ న్యాయ వాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఎన్నికల్లో గెలుపునకు సహకరించాలన్నారు.

## కొండాయపల్లె, పాచికలపాడు పశు ఆరోగ్య శిబిరం

### పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మండలం పశువైద్యాధికారి మల్లికార్జున రెడ్డి




**కమలాపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు గురువారం మండల పరిధిలోని పాచికలపాడు కొండాయపల్లి గ్రామం నందు పశువు ఆరోగ్య శిబిరాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పశువుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపేందుకు పశువైద్య శిబిరాలను అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నామన్నారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పశువు భీమా కార్యక్రమం రైతులు తమ పశువులకు బీమా చేయించాలన్నారు అందుకోసం అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 31 వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను అన్ని గ్రామాలలో నిర్వహిస్తామన్నారు అందులో భాగంగా పశు వైద్య శిబిరం నందు13 పశువులకు సాధారణ చికిత్సలు, 4 గర్భకోశ వ్యాధుల చికిత్సలు,112 పశువులకు నట్టల నివారణ మందు అందజేశామన్నారు అదేవిధంగా ,1345 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందును అందించడం జరిగినదనరు. ఈ కార్యక్రమంలో, సచివాలయ,ఏ హెచ్ ఏ,రమేష్, జ్యోతి, రైతులు పాల్గొనారు

## కెవికె శాస్త్రవేత్తలు మామిడి పంట యాజమాన్యంపై రైతులకు శిక్షణ



పీలేరు మేజర్ న్యూస్ : రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి అధ్వర్యంలో కోకోకోలా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో కెవికె శాస్త్రవేత్తలు మామిడిలో సమగ్ర పంట యాజమాన్యం పై రైతు శిక్షణ కార్యక్రమాన్ని బాలంవారిపల్లి గ్రామం, పీలేరు మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెవి కె శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ సమగ్ర పోషక మరియు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించినట్లయితే చీడపీడలను సమర్ధవంతంగా నివారించి అధిక నాణ్యమైన దిగుబడులను పొందవచ్చునని తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో పూత ఒకేసారి రావడానికి మల్టి-కె 10గ్రాములు, క్లోరిపైరిఫాస్ 50 ఇసి 1 మి.లీటరు,వేపనూనె 3మి.లీ మరియు సాప్ 2గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా తేనె మంచు పురుగు నివారించేందుకు మామిడి పచ్చి పూత దశలో తేనె మంచు పురుగు, బూడిద తెగుల నివారణకు బుప్రఫెజిన్ 1.5 మి.లీ, హెక్సాకొవజోల్ 2మిలీ మరియు సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం పిందె దశలో ఆశించే తేనె మంచు పురుగు, తామర పురుగు, నల్ల మచ్చ తెగులు, బూడిద తెగులు నివారణకు అసిఫేట్ం బుప్రోఫెజిన్ 1.5గ్రాముల ం థయోఫినేట్ మిథైల్ 1గ్రాం సూక్ష్మ పోషక మిశ్రమం 5గ్రాముల చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు అనిల్ కుమార్, ఉద్యాన అధికారి సుకుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారిణి రమాదేవి, రాస్ ప్రాజెక్టు సిబ్బంది సాయి చంద్ర బాబు, కిషోర్, నీరజ్, బాలంవారిపల్లి మరియు రేగల్లుకు చెందిన గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా 15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నిరుపేదలైన పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీకి చెందిన డి శంకరకు ఎనిమిది లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించడం జరిగింది అలాగే అదే పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీ చెందిన వాణిశ్రీ కి 7 లక్షల రూపాయల సీఎం రిలీఫ అండ్ చెక్కును అందించడం జరిగింది. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలవడమే కుటమీ ప్రభుత్వ లక్ష్యమని నిరుపేద అయినటువంటి ఇరు కుటుంబాలకు దాదాపుగా 15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించామని అలాగే నిరుపేదలైనటువంటి అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి ఎవరికైనా ఈ యొక్క సీఎం రిలీఫ్ ఫండ్ అనేటువంటిది ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, టిడిపి సీనియర్ నాయకులు ఖాదర్, లబ్ధిదారు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : నేటి యువతకు ఆదర్శం,భవిష్యత్తు తరాలకు నాయకుడు,యువనేత నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని రైల్వేకోడూరు యువత చే రేపు (23.01.2026) ఉదయం 10:30 కి రైల్వేకోడూరు ఎన్టీఆర్ సర్కిల్,చిట్వేల్ రోడ్డు నందు వినూత్న మరియు ప్రత్యేక కార్యక్రమం జరగనున్నది.అందరూ తప్పక హాజరు కావలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానం పలుకుతున్నాము. ఈ కార్యక్రమాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గశీ లో ఉండే టిడిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వాడివేడిగా సాగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**ఎమ్మెల్యే రూ.400 కోట్లు ఎప్పుడు ఇస్తారని వైసీపి కౌన్సిలర్స్ పట్టు - అభ్యంతరం వ్యక్తం చేసిన టిడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ**





మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది.గురువారం చైర్ పర్సన్ వరపన మనూజా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వైసిపి టిడిపి కౌన్సిలర్ల మధ్య వాదోపవాదాలు జరిగాయి.ముందుగా వైసిపి కౌన్సిలర్లు స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా మున్సిపాలిటీ అభివృద్ధికి 400 కోట్లు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని,ఆ నిధులు ఎప్పుడు ఇస్తారో తెలపాలని పట్టుబట్టారు.అలాగే వినియోగించుకున్న మునిసిపల్ సాధారణ విధులు రూ.40 కోట్లను తిరిగి ఇచ్చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ స్పందిస్తూ కౌన్సిల్ సమావేశంలో లేని ఎమ్మెల్యే గురించి ప్రస్తావించడం సబబు కాదన్నారు.దీనిని తాము ఆక్షేపిస్తున్నామన్నారు.మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.400 కోట్లు తీసుకొస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపిన విషయం వాస్తవమేనని,అయితే ఈ కౌన్సిల్ ముగిసేలోపే తెస్తామని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు.ఇంకా ఎమ్మెల్యేకి మూడన్నరేళ్లు సమయం ఉందని,ఈ కాలంలో ఆ నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.ప్రస్తుతం మదనపల్లి పట్టణంతోపాటు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని,ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నారని ఇది వైసీపీ కౌన్సిలర్లకు కనబడడం లేదా అని చురకలాంటించారు.వైసిపి కౌన్సిలర్ల తీరుకు నిరసనగా టిడిపి కౌన్సిలర్లు తులసి రామకృష్ణ,కరీముల్లాలు బాయ్ కాట్ చేశారు.అనంతరం వైస్ చైర్మన్లు జింక వెంకటా చలపతి,నూర్ అజామ్ మరియు కౌన్సిలర్లు మాట్లాడుతూ వైసిపి అభివృద్ధికి వ్యతిరేకం కాదని మున్సిపల్ ఎక్స్ అఫిషియో మెంబరుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా అంటే తమకు గౌరవమన్నారు.ఐదేళ్ల పాలన కాలంలో 33 మంది వైఎస?ర్సిపి కౌన్సిలర్లు ఎక్కడా అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే 400 కోట్లతో మునిసిపాలిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారని,ఆ నిధులు గురించి మాత్రమే తాము ప్రస్తావించామన్నారు.ఎనిమిది నెలల క్రితం ఓ కౌన్సిల్ సమావేశం తెలిపారని,మార్చిలో మా కౌన్సిల్ పూర్తవుతుందని అంతలోపు కొంత నిధులు మంజూరు చేస్తే వార్డులను ఎంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.అదేవిధంగా ఈ ప్రభుత్వం వినియోగించుకున్న రూ.40 కోట్లు సాధారణ నిధులు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం వార్డులలో వైసీపీ కౌన్సిలర్లు ఉన్నప్పటికీ టిడిపి ఇన్చార్జిలే పెత్తనం చెలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం కౌన్సిలర్లు పలు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ కె.ప్రమీల వాటికి వివరణ ఇచ్చారు.అదేవిధంగా అజెండాలోని మొత్తం 11 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలపడంతో చైర్ పర్సన్ సమావేశాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యానశాఖచే టమోటో పంటసాగు మార్కెటింగుపై సమావేశం

**- హాజరైన వ్యాపారస్థులు,కమిషన్ ఏజెంట్లు,అధికారులు - 50 శాతం రాయితీతో చిన్న క్రేట్లను ప్రభుత్వం మంజూరు చేయాలి**

**- ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ విజ్ఞప్తి**




మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉద్యాన శాఖ అద్వర్యంలో మదనపల్లె టమోటా మార్కెట్ యార్డ్ నందు టమోటా కోనుగోలుదారులు,వ్యాపారస్తులు,ఉద్యానశాఖ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులతో ప్రభుత్వం నియమించిన అధికారులు పవన్ కుమార్ సాహు,శరత్ టమోటా పంటసాగు మార్కెటింగ్ అంశాలపై చర్చా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గురువారం మార్కెట్ యార్డు సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మార్కెట్ కమిటీ చైర్మెన్ జంగాల శివరాం,వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జంగాల శివరాం మాట్లాడుతూ మదనపల్లి మార్కెట్ యార్డులో మార్కెటింగుపై కొనసాగుతున్న పద్దతులు,లోటుపాట్లు గురించి నివేదించడం కోరకు ప్రభుత్వం నియమించిన కన్సల్టెంట్స్ కి వివరించడం జరిగింది.అలాగే బయటనుంచి వచ్చిన వ్యాపారస్తులు,వారు ఎదుర్కోంటున్న సమస్యలు,రవాణా సమస్యలు,రైతుల సమస్యలు,రేటులో అధిక వ్యత్యాసాలు రావడానికి గల కారణాలను చర్చించడం జరిగింది.ఈ సీజనులో మదన పల్లె మార్కెట్లో చిన్న క్రేట్స్ (బాక్సులు) ప్రవేశపెట్టడం జరిగిందని,కావున ఉద్యానవనశాఖ ద్వారా 50 శాతం రాయితీతో 5 లక్షల టమోటా క్రేట్లు సప్లై చేయాలని కోరారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎస్.ఎస్.వి సుభాషిణి మాట్లాడుతూ ఈ కార్యమంలో జరిగిన చర్చలపై నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మనకు అవసరమైన అన్ని సదుపాయాలను అందించి పరోక్షంగా రైతులకు అదిక ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అలాగే టమోటా మార్కెట్లో జరిగే కోనుగోలు పద్దతులను పరిశీలించారు.అనంతరం క్షేత్రస్థాయిలో పంట పోలాలను పరిశీలించి,రైతులు ఏదుర్కోంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడి త్యాగరాజు,ఉద్యాన శాఖ అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి,మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ సెక్రటరీ అభిలాష్,ఉద్యాన శాఖ సహాయకులు సబ్రమణ్యం,పకృల్లాఖాన్,వ్యాపారస్తులు,రైతులు పాల్గోన్నారు.

# ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులను కూటమి ప్రభుత్వం అరికట్టాలి

**- బీసీల రక్షణ చట్టం కోసం అసెంబ్లీ తీర్మానం చేయాలి - బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు వెల్లడి**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,ముస్లిం,క్రిస్టియన్లపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని,బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు ఆరోపించారు.గురువారం స్థానిక ఇందిరా నగర్,బహుజన సేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల దాడుల పట్ల,ప్రభుత్వ వైఖరిని ఆక్షేపించారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయకుండా నీరుకార్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో సుప్రీంకోర్టు జడ్జిమెంటులో ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో 41 నోటీసు ఇవ్వడం దారుణమని,ఎంఎస?ం,ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ రుణాలు అందించకుండా కాలయాపన చేయడం,దీనిపై ఎస్సీ,ఎస్టీ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తే వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.బీసీలపై అధికార పార్టీ నాయకుల దాడులు చేయడం విచారకరమన్నారు.బీసీల రక్షణ చట్టంపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించి చిత్తశుద్ధిని నిలుపుకోవాలని హితవు పలికారు.ముస్లింలు క్రిస్టియన్లపై దాడులు రోజురోజుకు పెచ్చు మీరుతున్నాయని,ఉత్తర భారత దేశదాడుల సంస్కృతి ఏపీలో వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ,ఎస్టీ,బీసీ ముస్లిం క్రైస్తవులను కలుపుకొని పెద్దఎత్తున రక్షణ చట్టాల కోసం ప్రభుత్వానికి తెలియ జేయడానికి ఫిబ్రవరి 5వ తేదీ కుప్పంలో రాజ్యాంగ హక్కుల సదస్సు ఏర్పాటు చేశామని ప్రకటించారు.ఈ కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బహుజనసేన నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, రాఘవేంద్ర యాదవ్, బురుజు శివశంకర్, భానుప్రకాష్, మావిళ్ళ వెంకటేష్,శ్రీరాములు,మొహమ్మద్, కోనేటి సాంబలు పాల్గొన్నారు.

## బాంబులా పేలుతున్న పాత కాలపు టీవీలు



రామాపురం మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వలచెరువు గ్రామం గువ్వలచెరువు నందు పాతకాలపు టీవీలు బాంబుల్లా పేలుతున్నవి.కనుక ఎవరి ఇంట్లోనైనా పాతకాలపు టీవీలు ఉంటే వారిపై చర్యలు తీసుకోబడునని రామాపురం ఎస్ఐ శివకుమార్ అన్నారు. గువ్వల చెరువు నందు ఒక నెల రోజుల క్రితం టీవీ పేలడం జరిగినదని, ఇటీవల వేరొకరింట్లో పేలడం తో ప్రజలను భయభ్రాంతులకు గురి అయ్యారన్నారు. మరీ నిన్న రాత్రి మరల వేరొకరి ఇంట్లో టీవీ పేలినది కావున ప్రజలు భయానికి గురవుతున్నారని గువ్వలచెరువుకు వెళ్లి ఎవ్వరి ఇంట్లోనైనా పాత టీవీలు ఉన్నచో తొలగించాలని వాళ్లకు సూచనలు ఇచ్చారు. అటువంటి టీవీ లను తీసివేయాలని లేనిచో వారిపై చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.


## మాజీ సైనికుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు,మేజర్ న్యూస్ : డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని డివిజన్ ప్రెసిడెంట్ నెట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ హైస్కూలు గ్రౌండ్ కు చేరుకోవాలని ప్రార్థిస్తున్నాను .కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ హైస్కూలు గ్రౌండ్ లో జాతీయ జండా వందనం, గాంధీ రోడ్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, టీ బీ రోడ్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరుగుతుందనీ వివరించారు. కావున ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, యర్రగుంట్ల, పరిసర ప్రాంత సైనికుల, మాజీ సైనికులకు, వీరనారీ మనులు పాల్గొనాలని కోరారు.

## నేడు సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష

ప్రొద్దుటూరు , మేజర్ న్యూస్ : నేతాజీ సోషల్ క్లబ్ కడప జిల్లా వారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు కడప జిల్లాస్థాయిలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష కార్యక్రమాన్ని స్థానిక కృష్ణ దేవాలయం ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు నేతాజీ సోషల్ క్లబ్ జిల్లా కన్వీనర్ భాస్కరరావు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిభా పరీక్షలో ప్రథమ బహుమతిగా 5000 రూపాయలు, రెండవ బహుమతిగా 4000 రూపాయలు, మూడో బహుమతిగా 3000 రూపాయలు, 15 కన్సోలేషన్ బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సోషల్ క్లబ్ అధ్యక్షులు గురుకుమార్ మాట్లాడుతూ ఈ ప్రతిభా పరీక్ష లో జిల్లావ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 150 మంది పాఠశాలల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు. సోషల్ క్లబ్ వ్యవస్థాపకులలో ఒకరైన మైలవరం ఎంఈఓ చిట్టిబాబు మాట్లాడుతూ పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకంగా ఒక రైటింగ్ ప్యాడ్ మరియు పెన్ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్, జింకా సుబ్రహ్మణ్యం, నాగరాజు, కృష్ణ మోహన్ రావు, ఫయాజుద్దీన్, వన్నప్ప, సుబ్బయ్య, జమాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఆలయ పునః ప్రారంభానికి కృషి చేయండి

### - గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ
### - పదవి కాలం పూర్తైన సందర్భంగా సమావేశం



చక్రాయపేట మేజర్ న్యూస్: రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన గండి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానానికి సంబంధించి ఆలయ పునః ప్రారంభంనకు ప్రభుత్వం కృషి చేయాలని గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ అన్నారు. గురువారం గండి దేవస్థానంలోని కార్యాలయంలో తన ఛైర్మన్ పదవి కాలం పూర్తైన సందర్భంగా పాలక మండలి సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ల కాలం నుంచి పాలక మండలి ఛైర్మన్ గా దేవుని సేవ చేసే అవకాశం కల్పించిన మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో గండిక్షేత్రం నందు భక్తులకు నిత్యాన్నదానం మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏర్పాటు కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఆ నిత్యాన్నదానానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రూ.18 లక్షలు తన సొంత నిధులు అందజేశారన్నారు. అంతేకాకుండా భక్తుల సౌకర్యార్థం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణమునకు జిల్లా పరిషత్ నిధుల ద్వారా రూ.25 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. త్వరితగతిన ఆ పనులు పూర్తి చేయాలని కోరారు. ఇటీవల గండిక్షేత్రంలో పనిచేస్తున్న నలుగురు హౌస్ కీపింగ్ సిబ్బందిని తొలగించడం దారుణమన్నారు. పొట్ట కూటి కోసం పని చేస్తున్న వారిని పార్టీలకు అంటగట్టడం సరైంది కాదన్నారు. వీరిని తిరిగి విధుల్లోకి తీసుకుని న్యాయం చేయాలన్నారు. ప్రస్తుత కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య వచ్చిన మొదలు ఈరోజు వరకు బోర్డు సమావేశాన్ని నిర్వహించలేదని, ప్రస్తుతం ఉన్న కమిటీ ఎన్నడూ తీర్మానాలు చేయలేదన్నారు. అయితే తీర్మానాలు చేయకుండా నిధులు డ్రా చేసుకోవడం ప్రస్తుత ఇఓకు మాత్రమే దక్కుతుందన్నారు. తమ ప్రమేయం లేకుండా నిధులు డ్రా చేసి దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో గండి దేవస్థానం పునః నిర్మాణ పనులకీ దాదాపు రూ.22 కోట్లు నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టినప్పటికీ ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ప్రారంభించక పోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు చక్రపాణి రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## తుడుమల దీన్నేలో పశు ఆరోగ్య శిబిరం



ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తుడుమల దీన్నే గ్రామంలో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో భాగంగా ఉదయం నుంచే పశు వైద్య సేవలు అందించారు. గొర్రెలు, మేకలకు 3150 డోసుల డీవార్మింగ్ మందు, లేగ దూడలకు 63 డోసులు అందజేశారు. ఎస్?ఎస్?ఎస్ (సెక్స్ సార్టెడ్ సీమన్) విధానం ద్వారా కేవలం పెయ్య దూడలు మాత్రమే జన్మించే అవకాశం ఉందని, దీనివల్ల పాడి రైతులకు అధిక ఆదాయం వచ్చే అవకాశముందని రైతులకు వివరించారు. భవిష్యత్తులో మంచి మేలు జాతి పెయ్య దూడలు పొందేలా పశు సంవర్ధక శాఖ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒక్కసారి ఇంజెక్షన్ ఖర్చు రూ.150 మాత్రమేనన్నారు. పశువులు మరణించినప్పుడు రైతులకు నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం పశు బీమా పథకాన్ని అమలు చేస్తోందని పశు వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డా. యం. లక్ష్మయ్య తెలిపారు. ఈ పథకంలో ఒక్క పశువుకు రూ.298 ప్రీమియం చెల్లిస్తే రూ.30 వేల నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి రైతు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాల ఉత్పత్తి పెరగాలంటే పోషక విలువలు కలిగిన దాణాను పశువులకు అందించాలని, మంచి మేలు జాతి పెయ్య దూడలను జాగ్రత్తగా సంరక్షించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని తుడుమల దీన్నే గ్రామ పంచాయతీ సర్పంచ్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వీరనాగలక్ష్మీ (వీఎల్‌వో), కె. సుంకేసుల (ఆర్ఎల్‌యూ), టి. రవికుమార్ (ఏహెచ్‌ఏ ఆర్ఎస్‌కే త్రిపురవరమ్), సి. మనోజ్ (ఏహెచ్‌ఏ, ఆర్ఎస్‌కే మిడుతూరు), ఆర్. సుచిత్ర (ఏహెచ్‌ఏ ఆర్ఎస్‌కే తుడుమల దీన్నే), యం. మానస (ఏహెచ్‌ఏ ఆర్ఎస్‌కే బి.కొత్తపల్లె) తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో రామాయణం పరీక్ష పోటీలు



మైదుకూరు మేజర్ న్యూస్: కడప జిల్లా వ్యాప్తంగా విద్యా వికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే రామాయణం పరీక్ష పోటీలు మైదుకూరు పట్టణం లోని బ్లూబెల్స్ స్కూల్ మరియు వాసవి స్కూల్ నందు గురువారం నిర్వహించడం జరిగింది. చిన్నారులలో భారత దేశం ,సంస్కృతి, చరిత్ర, సంస్కారాలు, పండుగలు, ఉత్సవాలు, దేవాలయాలు, సామాజిక వ్యవస్థ మొదలైన వాటి గురించి అవగాహన కల్పించాలి అన్న సంకల్పంతో ప్రారంభించిన పోటీలు ఇవి. నేటి చదువుల వల్ల చిన్నారులలో అటు చదువు పట్ల గాని, ఇటు దేశం పట్ల గాని ఏ రకమైన ఆసక్తి కల్గడం లేదు. మార్కుల మీద ఉన్న దృష్టి చదువుల లోని మర్మం మీద ఉండడం లేదు. మొక్కుబడిగా మారింది నేటి విద్యా విధానం. పెద్దలకి క్షణం తీరిక లేని ఉద్యోగాలు.ఉమ్మడి కుటుంబాలు కరవైన ఈ కాలంలో చిన్నారులకు దేశ సంస్కృతి వివరించడం, వాళ్ళను సంస్కారంగల దేశభక్తులుగా చేయగల వాతావరణం ఇంటిలో కల్పించడం దాదాపుగా మృగమై పోయింది. ప్రతీ వారు వారిదైన పరిధిలో ఆగమ్యంగా ముందుకు వెళ్లిపోతున్నారు. మనకు మంచి పనులు చేసి గొప్ప విజయాలు సాధించిన వాళ్ళు చాలామంది ఉన్నప్పటికీ కేవలం రామాయణం -- రాముడే ఎందుకు నిర్వహించాల్సి వచ్చిందటే రాముడంటే ఆదర్శం,ధర్మానికి నిలువెత్తు రూపం,తన జీవితం మొత్తంలో గుండుసూది మొన అంత కూడా అధర్మం చేయలేదు, తప్పు చేయలేదు, అందుకు రాముడిని ఆదర్శంగా తీసుకోవాలి.

శ్రీరాముని జీవితం నుండి ఏదైనా ఒక్క గుణాన్ని మన రోజు వారి జీవితంలో అమలు చేస్తే మనము కూడా సమాజానికి ఆదర్శవంతం అవుతాము. ఉదాహరణకు జీవితంలో ఎప్పుడు అబద్ధం ఆడక పోవడం,పెద్దలను గౌరవించడం,అంటరానితనాన్ని దూరం పెట్టడం,ఏ సమస్యనైనా ఎదుర్కొనగల మానసిక ధైర్యం. రాముడిలో ఉన్న 16 రకాల సద్గుణాల(మంచి గుణాల్లో) ఒకదానిని తీసుకొని జీవితంలో ముందుకు సాగాలి. అదేవిధంగా రాముని ఆదర్శంగా తీసుకొని పిల్లలందరూ కూడా భారతదేశానికి నిబద్ధత కలిగిన ఒక డాక్టర్ గా,ఒక సైనికుడిగా,ఒక శాస్త్రవేత్తగ, ఒక పోలీస్ ఆఫీసర్ గా తయారయ్యి భారతదేశాన్ని దేశ భక్తితో ముందుకు తీసుకొని పోయి ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలో నిలబెట్టే విధంగా తయారు చేయడానికి, ఈ పరీక్ష పోటీల్లో నిర్వహించడం జరిగింది. గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని విద్యా వికాస్ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లోవిద్యా వికాస్ సేవా సమితి మైదుకూరు మండల ప్రముఖ్ . వీరభద్రుడు, సహ ప్రముఖ్, రామచంద్రుడు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఫిజిక్స్ స్కాలర్‌కు డాక్టరేట్




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఫిజిక్స్ స్కాలర్ జి. పుల్లయ్య కి వైవియూ డాక్టరేట్ ను ప్రకటించింది. భౌతిక శాస్త్ర ఆచార్యులు డాక్టర్ కె. వెంకట రావు పర్యవేక్షణలో “ఫోటోనిక్స్ ఉపయోగాల కోసం గాజుల ఆప్టికల్ లక్షణాలు విశ్లేషణ” అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాల యానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకం మేరకు నియమితులైన పర్యవేక్షకుల బోర్డు అలానే వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా జి. పుల్లయ్య రాసిన థీసిస్ డాక్టరేట్ నకు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్.వి కృష్ణారావు స్కాలర్ జి. పుల్లయ్యకు పీహెచ్డీ నోటిఫికేషన్ ను ప్రకటించారు. ఇతను తన పరిశోధనలో లేజర్స్, ఆప్టికల్ ఫైబర్స్, సేనాసార్స్ లకు ఉపయోగించే గాజుల యొక్క కాంతి సంబంధిత లక్షణాలను పరిశీలించి అధ్యయనం చేయడం జరిగిందని, ఈ వివరాలతో కూడిన పుస్తకాన్ని త్వరలో ముద్రించనున్నట్లు పరిశోధకుడు తెలిపారు. ఇతను ప్రస్తుతం నంద్యాల జిల్లాలోని బనగానపల్లె ప్రభుత్వ హైస్కూల్లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఇతనిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యాపకులు స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు వైయస్ ఎంపీపీ రామిరెడ్డి రాజారెడ్డి తాడేపల్లి లో వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని మర్యాద పూర్వంకా కలిసిన రైల్వేకోడూరు:వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు ,మిధున్ రెడ్డి కలవడం జరిగినది.

## (NMUA)జోనల్ పరిధి లో వివిధ సమస్యలపై పీలేరులో రిలే నిరాహార దీక్ష



**పీలేరు మేజర్ న్యూస్ :** ఈరోజు కడప జోన్ లోని డిపోల పరిధిలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికై కడప జోనల్ కమిటీ పిలుపుమేరకు కడప జోన్ లోని అన్ని డిపోలలో రిలే నిరాహార దీక్షలో భాగంగా పీలేరు డిపోలో కడప జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి ఆనంద్ ఆధ్వర్యంలో పీలేరు డిపోలో రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి ఎస్ ఎం రాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద, హరి, నాయుడు,బి శివశంకర, జయంతి, రోజా రమణి, రమేష్, భావజా, BVN నాయక్, సహదేవ నాయక్, దీక్షలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు సివి రమణ డిపో సెక్రెటరీ ఆదినారాయణ మరియు అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## పరాగ్ డైరీ ఉచిత వైద్య శిబిరం




ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండలంలోని వేపూరి కోట గ్రామంలో గురువారం పరాగ్ డైరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం డైరీ డాక్టర్ రూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు ఆయుర్వేద మందుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామంలోని 85 పశువులకు ఉచిత చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో పరాగ్ డైరీ ఏరియా మేనేజర్ సి దుర్గాప్రసాద్ డైరీ కన్సల్ టెంట్ శివ సుబ్రహ్మణ్యం, మేనేజర్లు రెడ్డి శేఖర్,పవన్ కుమార్, మరియు పాల సేకరణ ప్రతినిధి సుదర్శన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పిసిసి జనరల్ సెక్రెటరీ అల్లాబకష్



**రామాపురం మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో హుమయూన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పీ) పాల్గొన్నారు. పట్టణ ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నేత మహబూబ్ బాషా కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ వివాహ వేడుకల్లో ఆయనతోపాటు మదనపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రెడ్డి సాహెబ్ , డాక్టర్ వర్ధన్ , మల్లికార్జున , ముబారక్ , మహమ్మద్ తదితరు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం : సీఐ వెంకటేశులు




**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో గురువారం జాతీయ భద్రత మాసోత్సవాలు సీఐ వెంకటేశులు ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ వెంకటేశులు మాట్లాడుతూ, ఆరోగ్యం ఎంత ముఖ్యమో డ్రైవింగ్?లో జాగ్రత్త కూడా అంతే ముఖ్యమని అన్నారు. మద్యం సేవించకుండా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు.ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగితే కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతను కోరారు. నియమాలు ఉల్లంఘించేవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు.యువత అవగాహన పెంచుకొని సమాజంలో మార్పుకు దోహదపడాలని కోరారు. సోషల్ మీడియా శక్తివంతమైన మాధ్యమమని దానిని మంచికి ఉపయోగిస్తూ రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా యువత సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి సమాజంలో మార్పుకు దోహదపడాలని కోరారు.ఈ తరహా ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీరాములు మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.తుమ్మనం గుట్ట టోల్గేట్ నుండి జిల్లా సరిహద్దు వరకు జాతీయ రహదారిపై సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈ మధుసూదన్, కేసివిఆర్ ఇంజనీర్ మనోజ్ రెడ్డి,నేషనల్ హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్శిటీలో రేంజ్ సిస్టమ్స్ అంశంపై అతిథి ఉపన్యాసం






**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు అంతరిక్ష కేంద్రంలోని రాకెట్ లాంచ్ బేస్ స్టేషన్?ల కోసం రేంజ్ సిస్టమ్స్ అనే అంశంపై ఒక్క రోజు అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతదేశ ఇస్రో మాజీ శాస్త్రవేత్త,కిస్సెట్ డైరెక్టర్,భారత అంతరిక్ష విభాగానికి చెందిన ఇన్ స్పేస్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ బి.వి.సుబ్బారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాకెట్ ప్రయోగ సమయంలో దాని దూరం,దిశ,కదలికలను గుర్తించే రేంజ్ సిస్టమ్స్ ఎలా పనిచేస్తాయో విద్యార్థులకు వివరించారు.రాకెట్ ప్రయాణాన్ని నిరంతరం గమనించి అవసరమైన సమాచారాన్ని లాంచ్ బేస్ స్టేషన్?కు పంపించి,రాకెట్ నిర్ణయించిన మార్గంలోనే వెళ్తుందా లేదా అన్నది తెలుసుకోవడానికి ఈ వ్యవస్థలు ఉపయాగపడతాయని తెలిపారు.ఏదైనా లోపం వచ్చినప్పుడు వెంటనే గుర్తించి ప్రమాదాలను నివారించడంలో ఇవి సహాయపడతాయన్నారు.అంతేకాకుండా రాకెట్ ప్రయోగం విజయవంతంగా పూర్తయ్యేందుకు,ఉపగ్రహాన్ని సరైన కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు రేంజ్ సిస్టమ్స్ కీలక పాత్ర పోషితాయని తెలిపారు.అలాగే ఉపగ్రహాల రూపకల్పన,అభివృద్ధిలో భాగమైన వివిధ సబ్-సిస్టమ్స్ గురించి అవగాహన కల్పించారు.తక్కువ ఖర్చుతో అంతరిక్ష ప్రయోగాలు చేసి ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ఇస్రో సంస్థ గౌరవం తీసుకొచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు ఇస్రో,నాసా వంటి అంతర్జాతీయ పరిశోధనా సంస్థలలో ఆధునిక టెక్నాలిజీలపై అవగాహన పెంచుకొని,ఈ సంస్థలు అందిస్తున్న ఇంటర్న్ షిప్స్ మరియు ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని తెలిపారు.కంప్యూటర్ సైన్స్ తో పాటు ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ మరియు మెకానికల్ విభాగాలలో ఉద్యోగావకాశాలు లభిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఎమ్.శ్రీదేవి,కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.నిద్యా,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాసనసభ్యుడి చొరవతో పీలేరుకు మహర్దశ



**పీలేరు మేజర్‌న్యూస్ :** నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో పీలేరుకు మహర్దశ వచ్చింది. బ్రిటిష్ వారి పాలనలో ఇక్కడ న్యాయస్థానం , సబ్ జైలు, రక్షణ భటనిలయం, రెవెన్యూ కార్యాలయం,సబ్ రిజిస్టర్ కార్యాలయాలను నిర్మించారు. అవి అప్పటినుండి ఇప్పటివరకు సాగుతున్నాయి. 1952లో పంచాయతీ ఎన్నికలతో పాటు ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల కూడా జరిగాయి. పీలేరు శాసనసభ్యులుగా ఉన్నవారు వారి వారి పరిధిలో ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేశారు. 10 సంవత్సరాలకు మునుపు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అతని సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవ తో పీలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. మారుమూల గ్రామాలలో సైతం సిమెంటు రోడ్లు వేయించారు. కేవిపల్లి మండలం నూతన కాలవ నుండి జిల్లెల్ల మంద వరకు ? రోడ్ల నిర్మాణాలే కాక పింఛా నదిపై ఓవర్ బ్రిడ్జి నిర్మించారు. పీలేరులో రైల్వే అండర్ బ్రిడ్జిలు మార్గంలో పీలేరు నుండి సదుం మార్గంలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు కలికిరి మండలంలో సైనిక్ స్కూల్, జేఎన్ టి యు, పాలిటెక్నిక్ కృషి విజ్ఞాన కేంద్రం వంటి పలు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించి పీలేరు నియోజకవర్గం కేంద్రస్థాయిలో కూడా గుర్తింపు తెచ్చారు. రెండు సంవత్సరాలకు మునుపు అసెంబ్లీ ఎన్నికలలో కిషోర్ కుమార్ రెడ్డి శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేశారు. ఆయన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా ఉన్నారు. గ్రామపంచాయతీగా ఉన్న పీలేరు పంచాయతీని మున్సిపాలిటీగా చేయనున్నారు. మూడు నెలల తర్వాత మునిసిపాలిటీ ఎన్నికలు రానున్నాయి. మదనపల్లి జిల్లాగా చేయుటకు ఈయన కూడా కృషి చేశారు. పీలేరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయానికి మంజూరు చేయించుకున్నారు. త్వరలో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం కూడా రానున్నది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో పీలేరును మరింత అభివృద్ధి చేయనున్నారు.

## బద్వేల్‌లో అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన కారు..!

### ఎవరికి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్డు పద్మావతి హాస్పిటల్ సందులో నుంచి ప్రధాన రహదారిపై వస్తున్న కారు ఉన్నపలంగా అదుపుతప్పి సిద్ధవటం రోడ్డు వాసుదేవ హాస్పిటల్ పక్కన ఉన్న ఓ ఇంటిలోకి కారు దూసుకెళ్లింది. నిత్యం వాహనాల రద్దీతో ప్రధాన రహదారి అయినటువంటి సిద్ధవటం రోడ్డులో కారు అదుపు తప్పి జరిగిన ప్రదేశం లో చుట్టుపక్కల ప్రముఖమైన హాస్పిటల్లో నిర్వహిస్తుండడంతో రోగులు ఆసుపత్రికి వెళ్ళేందుకు వందలాదిమంది ఆ రోడ్డున ప్రయాణించేవారు ప్రమాదం జరిగే సమయంలో వాహనాలు ప్రజలు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదాలు సంభవించక పోవడంతో చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు. కారు స్పీడ్ గా రావడంతో పద్మావతి హాస్పిటల్ రోడ్డు నుంచి వేగంగావచ్చిన కారు ఇంటి గేటును బద్దలు కొట్టుకుంటూ ఇంటి ఆవరణంలో పలికి వెళ్లడం జరిగింది. ఆ సమయంలో ఇంటి ఆవరణంలో ఇంటికి సంబంధించిన వ్యక్తులు బయట లేకపోవడంతో వ్యక్తులకుఎలాంటి ప్రమాదం జరగలేదు . ఈ ఘటన ప్రమాదవశాత్తు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు



## నేడు చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవ


### ప్రిన్సిపాల్ కృష్ణవేణి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యా స్వరూపిణి అయిన శ్రీ శారదా మాత ఆశీస్సులతో ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల కోసం అక్షర స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తునమని ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు, గురువారం ఆమె మాట్లాడుతూ చైతన్య పబ్లిక్ స్కూల్ ను డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరం 2026 - 2027 నుండి ప్రారంభిస్తున్నామని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి స్థైర్యానంద సరస్వతీ పీఠాధిపతి చేతులమీదుగా, బాసర సరస్వతీ మందిరం నుండి తెప్పించిన గురువుల అక్షింతలు, ప్రసాదం, కంకణాలతో శుక్రవారం ఉదయం 10 గంటలకు సరస్వతీ పూజ, సామూహిక అక్షరాభ్యాసం, గురు వందనం కార్యక్రమమని డిగ్రీ కళాశాల, ప్రాంగణంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కమలాపురం మరియు చుట్టుపక్కల గ్రామాల తల్లిదండ్రులు తమ చిన్నారులతో కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని చైతన్య పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు తెలిపారు ఈ పాఠశాల స్థాపనకు ముఖ్య కారణం విద్యార్థుల సమగ్ర మూర్తి మత్వ వికాసం కొరకు, ఆదర్శవంతమైన, అనుభవజ్ఞులైన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల బృంద పర్యవేక్షణలో, బ్యాగు నిండా పుస్తకాలతో కాకుండా, శారీరక వికాసం కొరకు, మానసిక వికాసం కొరకు, చిన్నారులకు చక్కటి క్రీడలు, యోగాసనాలు, మెడిటేషన్, సంప్రదాయ నృత్యాలు వంటి భారతీయ సంస్కృతిని తీర్చిదిద్దే కార్యక్రమం చైతన్య పబ్లిక్ స్కూల్ నిర్వహిస్తుందని పాఠశాల నిర్వాహకులు తెలిపారు..

## నేడు చెన్నూరులో శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో అక్షరాభ్యాస మహోత్సవం



**చెన్నూరు,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చెన్నూరు కొత్త రోడ్డు సమీపంలో సరస్వతి నగర్ రోడ్డు ప్రక్కన ఏర్పాటుచేసిన విద్యా భారతి స్కూలు శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో శుక్రవారం ఉదయం 9 గంటలకు సామూహిక అక్షర భ్యాసము నిర్వహిస్తున్నట్లు శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు. కే వరలక్ష్మి.శిశుమందిర్ అభివృద్ధి కమిటీ కార్యదర్శి మామిళ్ళ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. సకల విద్యలకు ఆదిదేవత అయినా శ్రీ సరస్వతీ దేవి ఆవిర్భవించిన మాఘ శుద్ధ పంచమి( వసంత పంచమి) పర్వదినం శుభ సందర్భముగా ఈ సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించుకొని పాఠశాలలో చేరిన విద్యార్థులకు, శిశు విహార్ పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.సరస్వతి శిశు మందిర్లో చేర్పించే తల్లిదండ్రులు పూజకు కావలసిన పూజ సామాగ్రి పసుపు కుంకుమ పసుపు కొమ్ములు కొబ్బరికాయ అరటి పండ్లు దీప సామాగ్రి అగరవత్తులు కొత్త పలక బలపం పళ్లెం గ్లాసు బియ్యము సమకూర్చుకోవాలని తెలియజేశారు.చెన్నూరులోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.2026- 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్టు వారు వివరించారు.చెన్నూరు గ్రామ ప్రజలు చిన్నారులకు చక్కటి విద్య కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## లైంగిక వేధింపుల ఫిర్యాదుతో రామనపల్లి విఆర్‌ఓ వేణుగోపాల్ సస్పెన్షన్

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలం రామనపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న విఆర్ఓ వేణుగోపాల్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే రామనపల్లి విఆర? వేణుగోపాల్?పై లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదు అందిన నేపథ్యంలో, క్రమశిక్షణ చర్యలలో భాగంగా జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది.ఫిర్యాదును ప్రాథమికంగా పరిశీలించిన అనంతరం విచారణ పూర్తయ్యే వరకు విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## తమను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీసులు చర్యలు చేపట్టాలి

### ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి



**కడప, మేజర్‌న్యూస్:** గిరిజనులైన తమ వారిపై దాడి చేయడమే కాకుండా తమను ఇబ్బందులకు గురి చేసే విధానాలపై పోలీసులు తక్షణ చర్యలు చేపట్టాలని ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి అన్నారు, జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యను వివరించి అనంతరం విలేకరులతో జ్యోతి మాట్లాడుతూ ఈనెల 14వ తేదిన తమ వారిపై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సోదరుడు శివనారాయణరెడ్డితోపాటు మరికొందరికి ఈ సంఘటనతో సంబంధం ఉందని, తాము ఏ పార్టీకి చెందిన వారం కాదని, గిరిజన తెగకు సంబంధించిన వారమన్నారు, తమ వారిపై అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు, ఈ విషయంగా బాధితులైన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు, ఈ విషయంగా తాను బాధిత వర్గం తరుపున జిల్లా ఎస్పీని కలిస్తే ఆయన జమ్మలమడుగు డీఎస్పీ, ఇతర పోలీసు అధికారులకు న్యాయం చేయాలని ఆదేశించిన్నట్లు తెలిపారు, అయితే డీఎస్పీ, పోలీసు అధికారులు తమ పట్ల అనైతికంగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడుతున్నారన్నారు, అన్ని విధాల వెనుకబడిన తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, తమకు న్యాయం చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని, మధ్యలో వచ్చిన తనపై సైతం శంకర్?రెడ్డి, నాగేశ్వరరెడ్డిలు లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు, తమకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## చెన్నూరులో రథసప్తమికి ముస్తాబు అవుతున్న లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాలు

### 25న రెండు ప్రధాన ఆలయాల్లో కళ్యాణ మహోత్సవాలు, గ్రామోత్సవాలు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాలు రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా ముస్తాబు అవుతున్నాయి.ఈనెల 25వ తేదీన చెన్నూరులోని రెండు ప్రధాన వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో కళ్యాణ మహోత్సవాలు,గ్రామోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కడప--కర్నూలు జాతీయ రహదారి సమీపంలోని చెన్నూరు కొత్త రోడ్డు వద్ద సరస్వతి నగర్?లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ నిర్వహించనున్నారు.ఉదయం 4.50 గంటల నుంచి 6 గంటల వరకు మూలవిరాట్ స్వామివారికి అభిషేకాలు,పూల అలంకరణ జరగనుంది.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వార్లకు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం 3 గంటల నుంచి గ్రామోత్సవం నిర్వహించనుండగా,చెక్క భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా మధ్య ఊరేగింపు వైభవంగా సాగనుంది. అలాగే చెన్నూరు ట్రంక్ రోడ్డు ప్రక్కన వెలసిన పురాతన శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి (కోట్ల స్వామి) ఆలయంలో కూడా రథసప్తమి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆదివారం తెల్లవారుజామున ఉదయం 4 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు,పూల అలంకరణ నిర్వహిస్తారు.ఉదయం 5 నుంచి 8 గంటల వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయి.ఉదయం 8 నుంచి 10 గంటల వరకు చెన్నూరుకు చెందిన భక్త రామదాసు స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో గోవింద నామాల భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం జరుగనుంది. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం 3 గంటల నుంచి గ్రామోత్సవం పురవీధుల గుండా ఊరేగింపుగా కొనసాగుతుంది.రథసప్తమి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## భక్తులతో కలిసి యాత్రలో రామనామస్మరణ

### శ్రీరామ శోభాయాత్రలో ట్రాక్టర్ స్టీరింగ్ పట్టిన - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కడప, మేజర్‌న్యూస్ : కడప నగరంలో గురువారం ఘనంగా నిర్వహించిన శ్రీరామ శోభయాత్ర భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది, ఈ శోభయాత్రలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు, భక్తులతో కలిసి అడుగులు కలుపుతూ, రామనామ స్మరణతో యాత్రలో చురుగ్గా పాల్గొన్నారు, యాత్రలో భాగంగా శ్రీరాముని విగ్రహాన్ని అలంకరించి ఉంచిన ట్రాక్టర్?ను ఎమ్మెల్యే స్వయంగా నడపడం అందరి దృష్టిని ఆకర్షించింది, ప్రజలతో మమేకమై, భక్తి భావాన్ని ప్రత్యక్షంగా చాటిన ఆయన చర్యకు యాత్రలో పాల్గొన్న భక్తులు హర్షం వ్యక్తం చేశారు, ప్రజా ప్రతినిధిగా కాకుండా, ఒక భక్తుడిగా ఎమ్మెల్యే పాల్గొనడం యాత్రకు మరింత ఆధ్యాత్మిక శోభను చేకూర్చింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాముడు చూపిన ధర్మ మార్గమే సమాజానికి ఆదర్శం, భక్తి, సేవ, ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది అని తెలిపారు, ప్రజల సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను కాపాడటంలో తన వంతు బాధ్యతగా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు..

## నల్ల గంగమ్మ సన్నిధిలో సుగవాసి ప్రసాద్ బాబు



సంబేపల్లి మేజర్ న్యూస్ : సంబేపల్లి దేవరాయి నల్ల గంగమ్మ ఆలయాన్ని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు గురువారం సందర్శించారు . ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు ఆయనకు స్వాగతం పలికి ఆలయ సంప్రదాయాలతో సన్మానం చేశారు ముదినేని వడ్డేపల్లెకు చెందిన టిడిపి కార్యకర్త చల్లా రవీంద్ర మనవరాలు ధరణి వెంట్రుకల సాంగ్యం కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం చిన్న పాపను ఆశీర్వదించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి విందులో పాల్గొన్నారు.

## మందపల్లి పంచాయతీలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు



రాజంపేట రూరల్ మేజర్న్యూస్ : రాజంపేట మండలం మందపల్లి గ్రామపంచాయతీలో గురువారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. డాక్టర్ కే భాగమతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో 1200 గొర్రెలు, 400 మేకలకు అలాగే 54 నట్టల నివారణ మందులు తపించారు. ఎదకురాని చూడు నిలవని 10 పశువులకు అవసరమైన చికిత్సలు చేశారు. అలాగే 12 గేదెలకు చూడు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గేదెలు, ఆవులకు ఇస్తున్న రాయితీ పై, అలాగే ప్రభుత్వాలు ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలపై పశు యజమానులకు వివరించారు. అనంతరం డాక్టర్ భాగవతి మాట్లాడుతూ ఈ శిబిరాలలో పశువులకు గర్భకోస వ్యాధులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని, ముఖ్యంగా జీవాలకు నట్టల నివారణ మందులు తప్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మాణ చివరి దశలో ఉన్న పశువుల పాకను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు గంగరాజు, ప్రియాంక, పవన్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు చైర్మన్‌కు సన్మానం



సంబేపల్లి మేజర్ న్యూస్ : దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సుబ్బరాజు యాదవ్ ను భవన నిర్మాణ కార్మికులు ఘనంగా సన్మానించారు. గురువారం దేవరాయ నల్ల గంగమ్మ ఆలయం వద్ద ముద్దినేని వాళ్ళ పల్లి వడ్డేపల్లి గ్రామానికి చెందిన మేస్త్రి రవి ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ఆవరణలో ఎలాంటి నిర్మాణ కార్యక్రమాలైన తక్కువ రేట్ తో పని చేసి అమ్మవారికి సేవ చేసే భాగ్యం కల్పించాలని వారు కోరారు. నిర్మాణ కార్యక్రమాలు ఏవైనా ఉన్నా మీకు చెబుతామని వారికి చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓ గంగవరపు కొండారెడ్డి సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## కీరా దోసతో ఆరోగ్య అద్భుతాలు! : రోగ నిరోధక శక్తిని పెంచుతుంది

దువ్వూరు, మేజర్న్యూస్ : కీరా దోసకాయ.. వేసవిలో కీరా దోసకాయ తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ వేసవి కాలంలో నీళ్ళు ఎన్ని తాగిన వెంటనే దాహం వేస్తుంది. కీరా దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వలన ఈ కీరా దోసకాయలు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా కాపాడుతాయి. ముఖ్యంగా ఈ వేసవి కాలంలో కీరా దోసకాయ పంట బాగా వస్తుంది. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే కీరా దోసకాయ తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కీరా దోసకాయ తినడం వలన జీరక్రియ మెరుగువడుతుంది. మలబద్ధక సమస్యను అరికడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. కీరా దోసకాయను ఆహారంలో భాగంలో చేర్చుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కంటి చూపు మెరుగుపడుతుంది. కీరా దోసలో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. కీరా దోసకాయలో ఉండే మిటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కీరా దోసకాయలలో ఉండే మిటమిన్ కే వలన ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. మరియు ఎముకలు బలంగా తయారవుతాయి. చర్మ సంబంధిత వ్యాధులు రాకుండా కీరా దోస నివారిస్తుంది. చర్మం ముడతలు రాకుండా సహాయ పడుతుంది. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉంటుంది.. దయాబెటిస్ వ్యాధితో బాధ పడేవారికి కీరా దోసకాయ తినడం వలన మంచి ప్రయోజనం కలుగుతుంది. ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో



ఆహారంలో కీర దోస కాయను చేర్చుకుంటే మీ షుగర్ కంట్రోల్ అవుతుంది. కీరా దోసకాయలో చాలా పోషకాలు ఉండటం వలన మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కీరా దోసకాయలను తినటం వలన రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తుంది. మన శరీరంలో ఉన్న టాక్సిన్స్ ను బయటకు పంపి శరీరాన్ని రిపేర్ చేస్తుంది. ఎండాకాలంలో కీరా దోసకాయ శరీరంలో వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుంది. కీరా దోస మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. కీరా దోసలో క్యాన్సర్ ను నిరోధించే గుణాలున్నాయి. కీరా దోస హై బీపీని తగ్గించటానికి, తలనొప్పి వంటి నొప్పుల నుండి ఉపశమనానికి ఎంతగానో దోహదం చేస్తుంది. అందువలన చాల మంది ప్రస్తుతం కీరా దోసకాయ మీద ఇష్టపడుతున్నారు.

## ఆదిత్యలో ఇంటర్ యూనివర్శిటీ క్రికెట్ జట్టు ఎంపికలు

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : జెఎన్?టీయూ అనంతపురం పరిధిలోని అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ జట్టు ఎంపికలను పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ టి.నారాయణ రెడ్డి,కార్యదర్శి స్పోర్ట్స్ కౌన్సిల్,జెఎన్?టీయూ అనంతపురం హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. గౌరవ అతిథిగా డాక్టర్ సి.సతీష్ కుమార్,స్పోర్ట్స్ కౌన్సిల్ బోర్డు సభ్యులు,కుప్పం ఇంజినీరింగ్ కాలేజ్ పాల్గొన్నారు. ఈ ఎంపిక ట్రయల్స్?లో జెఎన్?టీయూ ప్రాంతానికి చెందిన 50 కళాశాలల నుంచి సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ ఆధారంగా 16 మంది ప్రధాన క్రీడాకారులు మరియు 6 మంది స్టాండ్?బై క్రీడాకారులుగా ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ఆర్.రామ్మోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ యం.నాగమల్లా రెడ్డి,కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు అభినందిస్తూ వారు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో యూనివర్సిటీ పేరు ప్రతిష్ఠలను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 23 నుండి 27వ తేదీ వరకు ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల,మదనపల్లెలో ప్రత్యేక




శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిక్షణ అనంతరం జెఎన్?టీయూ క్రికెట్ జట్టు మైసూరులోని జేఎస?స్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ నిర్వహించనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీల్లో పాల్గొననుంది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.విజయ భాస్కర్ నాయుడు,కన్వీనర్ ఆర్.సురేంద్ర బాబు మరియు ఎస్.జబివుల్లా బాషా ముఖ్య పాత్ర పోషించారు.

## కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి స్వాధీనం

- ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు
- హెచ్చరిక బోర్డు తొలగిస్తే క్రిమినల్ కేసులు
- తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి



సంబేపల్లి మేజర్ న్యూస్ : కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి కి ఆనుకొని ఉండే కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. గురువారం మోట కట్ల గ్రామం సర్వేనెంబర్ 811 లోని1.90 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు తమ సిబ్బందితో వెళ్లి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉండే సర్వేనెంబర్ 807 లోని రైతు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటూ ఉంటే తమ సిబ్బందితో వెళ్లి స్వాధీనం చేసుకున్నట్లు తాసిల్దార్ తెలిపారు. ఇది ప్రభుత్వ భూమి ఇందులో ఎవరు ప్రవేశించరాదంటూ ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోర్డును ఎవరైనా తొలగించిన ఎడల క్రిమినల్ కేసులు తప్పవని తెలిపారు. తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల మైన మాపై ఉందన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలియజేశారు. గ్రామాలలోని ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని ప్రజా అవసరాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ డి టి స్రవంతి, సర్వేయర్ హరికృష్ణ, ఈవోపీఆర్డి సునీల్ కుమార్, వీఆర్వోలు సుమీర, మల్లీశ్వరి, ఈశ్వరయ్య, కృష్ణయ్య గ్రామ సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణచైతన్య కళాశాలలో ఘనంగా ప్రారంభమైన క్రీడోత్సవాలు - 2026

- హాజరైన బిజెపి నాయకులు చల్లపల్లి నరసింహా రెడ్డి,డాక్టర్ ఎన్.సేతు
- ఘనస్వాగతం పలికిన కళాశాల కరస్పాండెంట్ బి.శశివర్ధన్ రెడ్డి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,గంగన్నగారిపల్లెలో గల శ్రీ కృష్ణ చైతన్య ఫార్మసి,నర్సింగ్ కళాశాలలో వార్షిక క్రీడోత్సవాలు - 2026 గురువారం నుండి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా విజయ భారతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు టాస్ వేసి ఇందులో టాస్ గెలిచిన జట్టుతో మొదటి మ్యాచ్ ను ప్రారంబించారు. ఈ క్రీడల్లో భాగంగా క్రికెట్,వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ వంటి వివిధ అటల పోటీలు నిర్వయించ బడునని కాలేజీల కరెస్పాండెంట్ బి.శశి వర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చల్లపల్లి నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం,శ్రమ,బృందసహకారాన్ని పెంపొందించడమే ఈ క్రీడల ముఖ్య ఉద్దేశ్యన్నారు. డాక్టర్ ఎన్ సేతు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను క్రీడా స్ఫూర్తితో మాత్రమే ఆడాలన్నారు. ఇందులో జయాపజయాలు గురించి ఎవరు నిరాశపడకూడదు. ఓటమి విజయానికి మార్గం చూపుతుందన్నారు. కాలేజీల కరెస్పాండెంట్ బి.శశి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడలు ద్వారా విద్యార్థుల అంతర్గత ప్రతిభలను చాటుకోవడానికి వేదికగా క్రీడలు నిలుస్తాయని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ అక్మల్ అలీ బేగ్,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఇంచార్జ ద్వారకనాథ్ రెడ్డి,కాలేజీల గౌరవ డైరెక్టర్,న్యాయ సలహాదారులు డాక్టర్ బి.కృష్ణారెడ్డి,పుంగనూరు రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ అధినేత డి.చంద్ర మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## హరే కృష్ణ ఇస్కాన్ 60 సంవత్సరాల సంబరాలు

### వసంత పంచమి వేడుకలు విజయవంతం చేద్దాం




**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఈనెల 23వ తేదీ శుక్రవారం సాయంత్రం 3.30 నిమిషాలకు సందర్భంగా తిరుపతి ఇస్కాన్ ఆధ్వర్యంలో.. పులివెందులోని పాత బస్టాండ్ దగ్గర నుండి వాసవి కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ ఉంటుంది. అనంతరం పులివెందులోని అలవలపాడు రోడ్డులో గల వాసవి కళ్యాణ మండపంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో యూత్ ఫెస్టివల్ లో భాగంగా 4 గంటల కి సరస్వతి పూజ మరియు పిల్లకు భగవద్గీత ఆధారంగా కార్యక్రమాలు మరియు ప్రత్యేకమైన ప్రసంగం ఉంటుందని తిరుపతి ఇస్కాన్ ప్రతినిధులు రాధా మనో హర్ దాస్, రాఘవ గోస్వామి దాస్, శ్రీకృష్ణ కాంతదాస్, నాగరాజు, గోవర్ధన్ విహారి దాస్ తెల్పినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు శ్రీమాన్ రేవతి రామన్ దాస్ మరియు, శ్రీమాన్ రాధా మనోహర్ దాస్ గారు వస్తున్నారు కావున తల్లిదండ్రులు తమ పిల్లలతో మరియు ఆత్మ బంధువులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు కార్యక్రమం అనంతరం భోజనప్రసాదం ఉంటుంది.

## అనాధవృద్ధులకు అన్నదానం ఏర్పాటు

### ఏపి రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షుడు కెపివి రమణ

### ఘనంగా జనసేన నేత డా.దాసరి రవిశంకర్ జన్మదిన వేడుకలు




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ జన్మదిన సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఏపి రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షుడు కెపివి రమణ వెల్లడించారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.దాసరి రవిశంకర్ జన్మదినం సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశామని, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని, ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా నియోజక వర్గంలోని ప్రజా సమస్యలపై దృష్టి సారించి, తక్షణమే పరిష్కరించేందుకు ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. జనసేన పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో ముందుకెళ్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, నాగమల్లికార్జున, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23 న జాతీయ ఓటర్ల దినోత్సవం

### జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

**కడప, మేజర్‌న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం మరియు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు జనవరి 25 ఆదివారం ప్రభుత్వ సెలవు కావడం వలన జిల్లా లోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు సంస్థలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ను 23 జనవరి 2026 (శుక్రవారం ) జరపవలసినదిగా ఆదేశాలు అందాయని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ విశ్వేశ్వర నాయుడు గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

# రక్త క్యాన్సర్‌కు ప్రపంచ స్థాయి వైద్య చికిత్సలు


### ప్రముఖ హెమటాలజిస్ట్ డా.కె. అశోక్ కుమార్




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** రక్త క్యాన్సర్ కు హైదరాబాదులోని సోమాజిగూడ నందున్న యశోద హాస్పిటల్స్ లో ప్రపంచస్థాయి వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు ప్రముఖ క్లినికల్ హెమటాలజిస్ట్, బిఎంటి ఫిజీషియన్ డాక్టర్ కె. అశోక్ కుమార్ తెలిపారు. గురువారం నగరంలోని ఎరముక్కపల్లి లో ఉన్న యశోద మెడికల్ సెంటర్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ లో నాలుగు రకాలు ఉన్నట్లు వివరించారు. అందులో లింఫోమా, మైలోమా,అక్యూట్ లుకేమియా, క్రానిక్ లుకేమియా ఉన్నాయని చెప్పారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన 65 సంవత్సరాల వృద్ధురాలు బ్లడ్ క్యాన్సర్తో బాధపడుతూ సోమాజిగూడ యశోద హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వచ్చిందన్నారు. సదరు మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించి మల్టిపుల్ మైలోమా గా నిర్ధారించామన్నారు. ఈ వ్యాధికి 4 నెలల కీమోథెరపీ ఇచ్చి వ్యాధి తగ్గిందని నిర్ధారించుకున్న తర్వాత ఆటోలాగస్ బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించామన్నారు. 5 సంవత్సరాల తర్వాత ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. హెమటాలజి,బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ యూనిట్లో లుకేమియా, లింఫోమాస్, మల్టీపుల్ మైలోమా, అప్లాస్టిక్ అనీమియా, తలసీమియా,సికిల్ సెల్ డిసీస్ వంటి కాన్సర్, రక్త రుగ్మతలకు పెద్దలు, పిల్లలకు సమగ్ర చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ తో ఇప్పటి వరకు 450 మందికి పైగా విజయవంతమైన బిఎంటి లను నిర్వహించినట్లు వెల్లడించారు. ఉమ్మడి కడప జిల్లా ప్రజల కోసం ప్రతి నాల్గవ గురువారం కడప లోని యశోద మెడికల్ సెంటర్ నందు అందుబాటులో ఉంటామన్నారు.ఇతర వివరాలకు 9063126579, 9154535818 అనే సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ మేనేజర్ సి.శ్రీనివాస రెడ్డి, యు. పెంచలయ్య, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్,సెంటర్ ఇన్చార్జి సుబ్బారెడ్డి,సి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంను యధావిధిగా అమలు చేయాలి

### ఆర్డీవోకి పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి వినతి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గశ్ పులివెందులలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ పథకం యధావిధిగా అమలు చేయాలనీ,వికసిత్ భారత్ రాంజీ కి మార్పువద్దనీ ఆర్డీఓ కార్యాలయం నందు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ,పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల కాదర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు విజయ,నగర ఉపాధ్యక్షులు చంద్ర బాబు ,బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు,నాయకులు సాయి,శ్యామ్,వినయ్ తదితరులతో కలిసి నిరసన కార్యక్రమము చేపట్టి, ఆర్?డీఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిశ్ది . పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి మాట్లాడుతు మహాత్మా గాంధీ ఉపాధి హామీ అనే పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 2 2006 న ఉమ్మడి అనంతపురం జిల్లాలో నీ సింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లిలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ,సోనియా గాంధీ ప్రారంభించారు.ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం విబి రాంజీ తీసుకురావడం జరుగుతుంది త్వరలో, పూర్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ అనే పథకశ్ ద్వారా కూ లీలకు ఉద్యోగం హోదాను కల్పించారు. డైరెక్టుగా ధనం వారి బ్యాంక్ ఖాతాలలోనేపడుతుంది. దీని సంబందించిన నిదులు 90% కేంద్ర ప్రభుత్వం, 10% రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది, దీని ద్వారా ఏ ఒక్క కార్మికుడు కాలి కడుపుతో ఉండదు, అదే విధముగా చిన్న కాల్వలు శుభ్రపరచడం, ఇంకుడు గుంతలలో నీరు నిల్వచేయడం వల్లన వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది. కానీ విబిరాంజీ పథకం అమలు అయితే 60% కేంద్రం, 40% రాష్ట్రం నిదులు ఇస్తారు. ఇప్పుడున్న రాష్ట్ర పరిస్థితుల్లో 40% ఇవ్వడం అంత సులువు కాదు, దీని వల్లన కులీలకు , కర్షకుల కు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కావున మీరు మా విన్నపాన్ని మన్నించి గవర్నర్, రాష్ట్రపతి, సి.ఎం. ల దృష్టికి తీసుకు వెళ్లి యధావిధిగా అమలు చేయాలని ఆర్డిఓని కోరినట్లు తెలిపారు.

# 2027లో న్యాక్‌కు వెళుతున్నాం.. సంసిద్ధం కండి

### త్వరలో వై.వీయూ కాన్వకేషన్ – పరీక్షల పర్యవేక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలి

### విదేశీ సంస్థల ఎంఓయులు పెరగాలి – ఉపకులపతి ప్రత్యేక సమావేశం.



**వై. వి. యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** 2026వ సంవత్సరం మనకు అత్యంత ప్రాధాన్యమైంది. ఒకవైపు నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ఉత్తమ ర్యాంకు సాధన, మరోవైపు 2027లో న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధన. ఈ రెండు లక్ష్యాలతో మనమంతా అంకిత భావంతో శ్రమించాల్సిన అవసరం ఉందని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఆయన విశ్వవిద్యాలయంలోని అన్ని శాఖల ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, స్కాలర్లతో పరిపాలన భవనంలోని అన్నమాచార్య సెనేట్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్కరణలలో భాగంగా రాష్ట్ర గవర్నర్, విద్యా శాఖ మంత్రి రాష్ట్రంలోని 22 విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లతో జరిగిన సమావేశంలో ఆరు ప్రాధాన్యత అంశాలు , విశ్వవిద్యాలయ లక్ష్యం గురించి వివరించారు. ప్రస్తుత మన లక్ష్యం స్టేట్ పబ్లిక్ విశ్వవిద్యాలయాల్లో 50 లోపు ర్యాంకు, ఓవరాల్ యూనివర్సిటీ ర్యాంకులలో వందలోపు ర్యాంకును పొందాల్సి ఉందన్నారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్.ఎ.ఎ.సి) ఏ ప్లస్ గ్రేడ్ సాధన మన ముందుందన్నారు. అలానే జాతీయ విద్యా విధానం– 2020 ప్రకారం అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఇవ్వాలన్నారు. విశ్వవిద్యాలయం 11వ, 12వ 13వ,14వ స్నాతకోత్సవం ఫిబ్రవరి చివరి వారంలో కానీ మార్చి మొదటి వారంలో కానీ నిర్వహించుకోవాలని గవర్నర్ నుంచి అనుమతి లభించిందన్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. విదేశాలలోని ప్రఖ్యాత సంస్థలతో మెమొరండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్ (ఎంఓయూ)లు చేసుకోవలసిన అవసరాన్ని గుర్తు చేశారు. స్కాలర్లు, అధ్యాపకులు మరింత శ్రమించి నాణ్యమైన పరిశోధనలు చేసి వాటి ఆర్టికల్స్ ప్రఖ్యాత జర్నల్స్ ప్రచురితమయ్యేలా చూడాలన్నారు. 29 శాఖల పూర్వ విద్యార్థుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్లేస్మెంట్ సెల్ ద్వారా క్యాంపస్ డ్రైవ్ లో నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు బలమైన మానసిక స్థితిని కలిగి ఉండేందుకు సైకాలజీ శాఖ ద్వారా కౌన్సిలింగ్ క్రమం తప్పకుండా నిర్వహించనున్నామన్నారు. నెట్, సెట్ పరీక్షలకు శిక్షణ నిరంతరం కొనసాగుతుందన్నారు. త్వరలోనే అసోసియేట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లుగా పదోన్నతి ఇవ్వనున్నామని వెల్లడించారు. నాణ్యమైన బోధన, పరిశోధన కు వైవీయు కేంద్రం కావాలని ఆ దిశగా మనందరి ప్రయత్నం సాగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ స్కాలర్లు విశ్వవిద్యాలయం అందించే శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన పరిశోధనలు చేయాలని, హాజరు తప్పనిసరిని తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాపకులు స్కాలర్లు పాల్గొన్నారు..

# జేఎన్టీయూ క్రికెట్ జట్టుకు విశ్వం ఎంబీఏ విద్యార్థి ఎంపిక

**- అభినందించిన చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపల్, డి.రమణారెడ్డి**



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న కే.నికిత్ గౌడ్ రాయలసీమ రీజియన్ నుండి జేఎన్టీయూ అనంతపురం యూనివర్సిటీ క్రికెట్ టీంకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.నికిత్ గౌడ్ ఈనెల 27వ తేదీ నుండి మే 5తేదీ వరకు మైసూరులో జరిగే క్రికెట్ పోటీల నందు జేఎన్టీయూ యూనివర్సిటీ తరఫున క్రికెట్ ఆడవలసిందిగా జేఎన్టీయూ క్రీడల విభాగాధిపతి ప్రొఫెసర్ టి.నారాయణ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.క్రికెట్ టీంకు కె.నికిత్ గౌడ్ ఎంపిక అయినందుకు కళాశాల ప్రిన్సిపల్ మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ జి.ఎల్ మీనా,అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ పిఈటి మాస్టర్స్ మహేంద్ర రాజ్ కుమార్,సురేష్ తదితరులు సూచించారు.అదేవిధంగా కే.నికిత్ గౌడ్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కళాశాల కీర్తి ప్రతిష్టలు పెంచుతానని ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం



కలికిరి మేజర్ న్యూస్: గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం చేయవచ్చునని వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి అన్నారు. గురువారం కలికిరి మండలంలో వైఎస?ర్సిపి గ్రామ కమిటీలు కలికిరి మండల కన్వీనర్ చింతల రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మూరెవాండ్లపల్లి మరియు టీ సంద్రావారిపల్లి గ్రామాలలో నూతన కమిటీలు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల ఇబ్బందులను గుర్తించడంతోపాటు నాయకత్వ లక్షణాలు కూడా పెంచుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ ఆఘామొహయుద్దిన్, నీళ్ల భాస్కర్, రత్న శేఖర్ రెడ్డి, రియాజ్ ఖాన్, ద్వారకనాథ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రఘు, అశోక్, ఎస్టిడి హరి, బావాజీ, శ్యామ్యూల్, భాను, నరేష్, ప్రభాకర్. షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లి పంచాయతీ దిగు ముత్రవారిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ ఆదేశాలతో గురువారం ఏ.డి డాక్టర్ సుమిత్ర,మండల అధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీలోని 165 పశువులకు బ్యాటాక్స్ పిచికారి, 36 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 106 పశువులకు నట్టల నివారణ మందులు తాపించడం జరిగింది. డాక్టర్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 8 గ్రామ పంచాయతీలలో పశు ఆరోగ్య స్వరాలు నిర్వహించి 580 పశువులకు చికిత్సలు చేయడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలలో పాడి రైతులు సైతం ఉత్ ఉత్సాహంగా పశువులను శిబిరాలకు తరలించి పశువులకు వైద్యం పొందుతున్నట్లు చెప్పారు. ఈ పశువైద్య శిబిరంలో అంబులెన్స్ డాక్టర్ ఇందు, సహాయకులు రమేష్, శిరీష, దేవేంద్ర, పూర్ణిమ పాడి రైతులు పాల్గొన్నారు.

# సత్తెమ్మ తల్లి విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే నల్లారి



కలికిరి మేజర్ న్యూస్: గండబోయినపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శ్రీ సత్యమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గండబోయినపల్లిలోని శ్రీ సత్యమ్మ తల్లి కోట ఆవరణలో 16 అడుగుల ఎత్తైన శాంతి స్వరూపంలో, భక్తులకు అభయహస్తం ప్రసాదిస్తున్న శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి, పరదా తొలగించి శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహాన్ని భక్తుల మధ్య ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆలయాలు గ్రామ ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. భక్తుల కోరికలు నెరవేరాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ సత్తెమ్మ తల్లిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల సాంస్కృతిక వైభవాన్ని మరింత పెంచుతాయని అన్నారు. శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం, దాతల ఉదారతతో ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని తెలిపారు. శ్రీ సత్తెమ్మ తల్లి కటాక్షంతో గ్రామానికి శుభకార్యాలు, మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు. విగ్రహావిష్కరణకు ముందుగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్యాండ్ మేళాలు, టపాసాల మోతలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, ఆలయ కమిటీ కార్యదర్శి సద్దల చక్రపాణి, సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ రెడ్డి, సర్పంచ్ గుర్రప్ప, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కంభం దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, టీడీపీ నాయకులు విఠలం శ్రీధర్ రెడ్డి, కోసూరి రమేష్, చింతపర్తి శేషాద్రి రెడ్డి, ఉపాధ్యాయిని కళ్యాణి, శంకర, కృపాల్, విగ్రహ దాతలు సద్దల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఏపీఎండిసి సంస్థ అధినేతల నిర్ణయాలతో సతమవుతమవుతున్న స్థానిక మిల్లర్ల యాజమానులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : ఏపీఎండిసి సంస్థ అధినేతల నిర్ణయాలతో సతమవుతమవుతున్న స్థానిక మిల్లర్ల యాజమాన్యాలు 7000 కుటుంబాలకు జీవనోపాధి, రోడ్డున పడ్డ 50000 వేలమంది పరోక్ష ఉద్యోగులు లక్షల్లో కూలీలు బల్క్ టెండర్ దారు రేటుకే ముగ్గురాయి సప్లై చేసి ప్రభుత్వం ఆదుకోవాలంటూ స్థానిక వాసుల సమావేశం తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని మంగంపేటలో ఉన్నటువంటి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థను నమ్ముకుని 180 వరకు ముగ్గురాయి మిల్లులను ఏర్పాటు చేసుకున్నారు స్థానిక వాసులు ఈ మిల్లుల ద్వారా ప్రత్యక్షంగా 7000 కుటుంబాలతో పాటు పరోక్షంగా రెండు లక్షల మంది వరకి జీవనోపాధి ఉండేదని ప్రభుత్వ నిర్లక్ష్యమో సంస్థ యాజమాన్యాల చేతివాటమో తెలియదుగాని రాయి మిల్లులకు సప్లై చేయకపోవడంతో మిల్లులు ఆగిపోయి యాజమానులు అప్పుల పాలై ఆత్మహత్యల వరకు వెళ్లారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే కొన్ని మిల్లులకు లోన్లు ఇచ్చినటువంటి బ్యాంకులు వేలం వేసి కాపలా దారులను కూడా ఏర్పాటు చేసుకున్నారని, స్థానికులు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టే మిల్లులను కట్టి అటు ప్రత్యక్షంగానూ ఇటు పరోక్షంగాను లక్షల మందికి జీవనోపాధి కలిగిస్తే సంస్థలో పనిచేసే బడా బాబులు తమ ఖజానాలను నింపుకోవడం కోసం లక్షల టన్నుల ముగ్గు రాయిని అతి తక్కువ ధరకే టెండర్ ద్వారా వారికి కావాల్సిన వ్యక్తికి టెండర్ కట్టబెట్టేందుకు అందరికీ వర్తించని విధంగా నిబంధనలను ఏర్పాటు చేసి తమకు అనుకూలమైన వ్యక్తికే టెండర్ వచ్చేలా ప్రకటన ఇవ్వడం జరిగిందని దానికి ఇద్దరూ టెండర్ వేయగా ఒక్కరే దక్కించుకున్నారని ఐదు సంవత్సరాల వరకు వారికి 1190 రూపాయలకే లక్షల టన్నులు రాయిని అంటగట్టారని, అదే రేటుకు స్థానిక మిల్లర్లకు సప్లై చేయకుండా 500 పెచ్చుతో సప్లై చేస్తున్నారని దానివల్ల భారీగా మిల్లు యాజమాన్యాలు నష్టపోవడమే కాక మిల్లులు మూతపడడంతో వేలం వరకు పోయే పరిస్థితికి తెచ్చారని ప్రభుత్వం స్పందించి నిజా నిజాలను నిగ్గు తేల్చి స్థానిక వాసులకు న్యాయం చేయాలని నేడు మంగంపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు మిల్లుల యాజమానులు సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో వారి గోడును వెల్లగక్కారు. వీరు గోడు విన్న ప్రభుత్వం దీనిపై మునుముందు ఏ విధంగా స్పందించి వీరికి న్యాయం చేస్తుందో ఉపాధి కోసం దేశ విదేశాలను తిరుగుతున్న మంత్రులను ఆలోచింపజేసి స్థానిక వాసులకు ఉపాధి కలిగేలా ఎటువంటి చర్యలు తీసుకోబోతుందో వేచి చూద్దాం అంతవరకు సెలవు నమస్కారం.


# పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి

**-ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**



కలికిరి మేజర్ న్యూస్: పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్వగృహం నగిరిపల్లిలో నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో సీఎం సహాయ నిధి మంజూరైన 63 మంది బాధితులకు 91 లక్ష 12వేలా 253 రూపాయలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ లక్షల రూపాయలు హాస్పిటల్లో ఖర్చు చేసి ఆర్థికంగా కృంగిపోయిన ప్రజలను సీఎం సహాయ నిధి ఎంతగానో ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రజలు కూడా ఆర్థికంగా, ఆరోగ్యం గా ఉండేలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టి అర్హులైన పేద వారికీ అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మండలంలో ఎవరికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న నేరుగా వచ్చి తనకే చెప్పాలని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షులు షాబుద్దీన్, నాయకులు నిజాముద్దిన్, దినకర్ గౌడ్, యర్రం రెడ్డి, రమేష్ బాబు, సహదేవ రెడ్డి తదితర నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన శీలం రమేష్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మదనపల్లె పట్టణానికి చెందిన వైకాపా అన్నమయ్య జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు శీలం రమేష్ గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శీలం రమేష్ మాట్లాడుతూ జగనన్న తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని,ఆయనను కలుసుకోవడం తనకు ఎప్పుడు ప్రత్యేకమేనన్నారు.అదేవిధంగా గతంలో వైఎస?ర్సిపి చేనేత కార్మికుల కోసం ప్రవేశపెట్టిన నేతన నేస్తం,సబ్సిడీలు చేనేత రంగం అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయన్నారు.ప్రస్తుతం ఆ పథకాలను కొనసాగించకపోవడంతో నేతన్నలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అధినేత దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.జిల్లాలో వైకాపా చేనేత విభాగాన్ని బలోపేతం చేయాలని,మదనపల్లి నియోజకవర్గంలో సమన్వయకర్త నిస్సార్ అహ్మదుతో కలిసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.ఎవరు అధైర్యడాల్సిన అవసరం లేదని 2029లో మరోసారి మన ప్రభుత్వం వస్తుందని,అప్పుడు చేనేత రంగానికి మరింత ప్రాధాన్యతనిస్తామని హామీ ఇచ్చారన్నారు.అంతేకాకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి జగన్ 2.0లో సముచిత స్థానం కల్పిస్తామని జగనన్న భరోసానిచ్చారని ఆయన వెల్లడించారు.

## పురాతన అక్కదేవతల గుడి వద్ద గుర్తు తెలియని వ్యక్తుల తవ్వకాలు





పీలేరు మేజర్ న్యూస్ : పీలేరులోని నూనె విత్తుల కర్మాగారం వెనుక భాగంలో గల అక్కదేవతల గుడి వెనుక భాగంలో శివలింగం వెనుక భాగంలో గుప్తనిధులకయ్ గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు పురాతన గుడి అయినటువంటి అక్కదేవతలకు నిత్యం పూజకుందుతున్నటువంటి సందర్భంలో అక్కడికి వెళ్లి చూడగా అక్కడ ఆ అదృశ్యాన్ని చూసినటువంటి చుట్టుపక్కల వారు భయాందోళనకు గురవుతున్నారు.

## వీ.హెచ్.పి ఆధ్వర్యంలో విద్యార్థులకు రామాయణ పరీక్షలు

**- జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్ వెల్లడి**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : విద్యా వికాస్ సేవా సమితి పేరుతో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మదనపల్లి పరిధిలో అయోధ్య బాల రాముడి ప్రతిష్ట రోజైన జనవరి (22వ తేదీ) గురువారం రామాయణ పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు.ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు శ్రీరామచంద్రుని గుణగణాలు,రామాయణంలోని ఆదర్శాలు,భారతీయ సంస్కృతి,నైతిక విలువలు తెలియజేయడం ప్రధాన ఉద్దేశ్యం.ఈ రామాయణ పరీక్షలు మదనపల్లి,తంబళ్లపల్లి,కలికిరి,వాల్మీకిపురం పరిసర ప్రాంతాలలో సుమారు 16 పాఠశాలల్లో నిర్వహించబడ్డాయి.ఈ పరీక్షలలో దాదాపు 1830 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేకంగా రామాయణానికి సంబంధించిన పుస్తకాలు,ప్రశ్నాపత్రాలు అందించడమే కాకుండా ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుంది.అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల యాజమాన్యాలకు,ఉపాధ్యాయులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు విశ్వహిందూ పరిషత్ మదనపల్లి సమితి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సంస్కారవంతమైన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి,పిల్లల్లో ధార్మిక భావన,క్రమశిక్షణ,దేశభక్తి పెంపొందించడమే లక్ష్యమని జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్ తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం చేసింది శూన్యం

**- ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదు - టిడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ ఆగ్రహం**



మదనపల్లె,మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మదనపల్లి నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాను నిధులు తీసుకురాలేదని విమర్శించడం వైసిపి కౌన్సిలర్లకు తగదని తెలుగుదేశం కౌన్సిలర్ తులసి రామకృష్ణ విమర్శించారు.గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో మదనపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిధులు తీసుకురాలేదని వైసిపి కౌన్సిలర్లు విమర్శించడం సరైంది కాదని తులసి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం భరతమాత విగ్రహం వద్ద కౌన్సిలర్ కరీముల్లాతో కలిసి మీడియాతో మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దఎత్తున నిధులు తీసుకొస్తానని గతంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష మదనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో హామీ ఇవ్వడం జరిగిందని,ఇచ్చిన మాట ప్రకారం డ్రైనేజీలు,రోడ్లు,మంచినీటి ప్లాంట్లను పెద్దఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని,నేడు నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇచ్చిన మాట ప్రకారం 400 కోట్లు నిధులు తీసుకురాలేకపోయారని విమర్శించడం వైసిపి కౌన్సిలర్లకు తగదని హితవు పలికారు.గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టిప్పుసుల్తాన్ మైదానంలో నిర్వహించిన సిద్ధం సభలో మదనపల్లి అభివృద్ధి కోసం 40 కోట్లు నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారని,ఆ డబ్బులు తీసుకురాలేని వైసిపి కౌన్సిలర్లు కూటమి పాలనను,ఎమ్మెల్యే షాజహాన్ బాషా విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మదనపల్లి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల అజెండాను చర్చించాల్సిన కౌన్సిలర్లు సమావేశాన్ని తప్పుదోవ పట్టించి విలువైన సభ సమయాన్ని వృధా చేశారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తులసి రామకృష్ణతోపాటు కౌన్సిలర్ కరీముల్లా పాల్గొన్నారు.

# తట్టి శ్రీనివాసులురెడ్డి అనుభవం వైసిపి బలోపేతానికి దోహదం

**- మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ స్పష్టం**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : వైయస్సార్ సిపి సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం,రాబోయే రాజకీయ సవాళ్లకు సమర్ధంగా ఎదుర్కోవడానికి సిద్ధమవడమే లక్ష్యంగా పార్టీ అదిష్టనం ఆదేశాల మేరకు వైయస?ర్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సంస్థాగత నిర్మాణం చేపట్టడం జరిగిందని నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రామసముద్రం మండలంలో సమావేశాన్ని నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రామసముద్రం మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డిని పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు.పార్టీ సంస్థాగత నిర్మాణం పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి ఆద్వర్యంలో నేటి నుండి జరుగుతుందని,నాయకులు,కార్యకర్తలు పూర్తి స్దాయిలో సహకారం అందించాలని సూచించారు.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు మరింత పటిష్టంగా తీర్చిదిద్దే దిశగా సమాయత్తం కావడమే సమావేశ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.మండల కమిటీల నియామకాలకు సంబంధించి చేపడుతున్న ప్రక్రియను సవివరంగా వివరించారు.పార్టీ నిర్మాణం వ్యవస్థబద్ధంగా, పారదర్శకంగా జరగనున్నట్లు స్పష్టం చేశారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావడం ఖాయమని అందుకు పార్టీ బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని వివరించారు.అనంతరం మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పునాదులు గట్టిగా వున్నప్పుడే పార్టీ బలంగా వుంటుంది.గ్రామస్థాయిలో పార్టీ బలంగా వుండడానికి కష్టపడిన కార్యకర్తలను గుర్తించి,వారికి భాధ్యతలు అప్పగించే దిశగా గ్రామస్దాయిలో సమావేశమై కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతోందని వెల్లడించారు.ప్రజలలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను వైసిపి నాయకులు,కార్యకర్తలు అందించి పుచ్చుకొని గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు.ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి నగదు రూపంలో లబ్ది చేకూర్చే చర్యలు కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేపట్టిందన్నారు.ప్రజలకు ఇదే విషయాన్ని మళ్ళీ,మళ్ళీ తెలియజేయాలని సూచించారు.జగన్ 2.0లో కార్యకర్తలకే అధిక ప్రాధాన్యత వుంటుందని వెల్లడించారు.ఈ సమావేశంలో తట్టి శ్రీనివాసులు రెడ్డి,డాక్టర్ అనిల్ రెడ్డి,కేశవ రెడ్డి,రమణా రెడ్డి,గెవన్న,సి. హెచ్ రామచంద్రారెడ్డి,కృష్ణా రెడ్డి,సి. హెచ్.ప్రకాష్,రెడివెరై గౌడ్,తిమ్మయ్య, మాధవరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, తిమ్మారెడ్డి,దర్శన్ గౌడ్ బాలాజీ పాల్గొన్నారు.

## కల్పవృక్ష వాహనంపై విహరిస్తున్న స్వామి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న టిటిడి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం వెంకటేశ్వరుడు కల్పవృక్ష వాహనంపై ఊరేగారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం ధూప దీప నైవేద్యాలతో పలు రకాల పుష్పాలతో అలంకరించి స్వామివారిని ఉదయం కల్పవృక్ష వాహనం సాయంత్రం హనుమ వాహనంపై ఆలయ మాడవీధులు తోబాటు కోసువారిపల్లె పురవీధుల్లో మంగళ వాయిద్యాలు, గోవింద నామ స్మరణం, పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో టిటిడి అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వామి అర్చకుల బృందం, టిటిడి అధికారులు కృష్ణమూర్తి, నగేష్, మురళి వందలాదిమంది స్వామి భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు.

## ఏపీ భవిష్యత్తు తార మంత్రి నారా లోకేష్




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు ఉన్న నేత రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ మస్తాన్ తెలిపారు.శుక్రవారం మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు దేశ,విదేశాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఎంతో ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.అదేవిధంగా మదనపల్లి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడిగా,ఐటీ శాఖ మంత్రిగా ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ముఖ్యంగా యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో కృషి చేస్తున్నారని ప్రశంసించారు.భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా లోకేష్ కావడం ఖాయమన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో జరిగే మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఎస్.ఏ మస్తాన్ కోరారు.